# చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

నిజామాబాద్
గురువారం
24.04.2025

సంపుటి : 15 సంచిక: 225
పేజీలు: 8 వెల: రూ. 2

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్




## అర్ధ శతకంతో మెరిసిన హిట్‌మ్యాన్.. సన్‌రైజర్స్‌పై ముంబై భారీ విజయం

ఐపీఎల్ 18వ సీజన్‌లో ముంబై ఇండియన్స్(Mumbai Indians) జోరు కొనసాగుతోంది. ఓటమితో సీజన్‌ను మొదలెట్టిన ముంబై.. వరుసగా నాలుగో విజయంతో ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది. బుధవారం సన్‌రైజర్స్ హైదరాబాద్ (SRH)ను పాండ్యా సేన 7 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. కమిన్స్ బృందం తడబడిన చోట ముంబై ఓపెనర్ రోహిత్ శర్మ(70) ఖతర్నాక్ బ్యాటింగ్ చేశాడు. 36 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. సూర్యకుమార్ యాదవ్(40 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. జీషన్ బౌలింగ్‌లో మిస్టర్ 360 రెండు బౌండరీలతో ముంబైకి ఐదో విజయాన్ని కట్టబెట్టాడు. దాంతో.. ముంబై మూడో స్థానానికి ఎగబాకగా.. ఆరెంజ్ ఆర్మీ 9వ స్థానంలోనే ఉండిపోయింది. సన్‌రైజర్స్‌ను 143 పరుగులకే కట్టడి చేసిన ముంబై ఇండియన్స్‌కు శుభారంభం దక్కలేదు. ఫామ్‌లో ఉన్న ఓపెనర్ రియాన్ రికెల్టన్(11)ను జయాద్కాట్ రిటర్న్ క్యాచ్‌తో వెనక్కి పంపాడు. ఆ తర్వాత విల్ జాక్స్(22) అండగా రోహిత్ శర్మ(70) ఆరెంజ్ ఆర్మీ బౌలర్లను ఉతికేశాడు. ఈ ఇద్దరూ ఫోర్లు, సిక్సర్లతో చెలరేగగా ముంబై 6 ఓవర్లలోనే 56 పరుగులు చేసింది. ముంబైని గెలుపు దిశగా నడిపిస్తున్న ఈ జోడీని జీషన్ విడదీశాడు.

# మరోసారి సర్జికల్ స్ట్రైక్..!



- మోడీ అత్యవసర మీటింగ్
- ఉగ్రదాడి, భద్రతా చర్యలపై చర్చ
- కౌంటర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం!
- ఉగ్రదాడికి గట్టి బదులిస్తామన్న రాజ్‌నాథ్ సింగ్
- ఉగ్రవాదానికి తలొగ్గేదే లేదన్న అమిత్ షా
- సెర్చ్ ఆపరేషన్ ముమ్మరం చేసిన భద్రతా దళాలు
- ఇప్పటికే ముష్కరుల ఊహాచిత్రాలు విడుదల

**చట్టం, ఢిల్లీ :** కశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడితో యావత్ భారత దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ నేపథ్యంలో సౌదీఅరేబియా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ తన పర్యటనను అర్ధాంతరంగా ముగించుకొని భారత్ తిరిగి వచ్చారు. అనంతరం మోడీ అధ్యక్షతన భద్రతా కేబినెట్ కమిటీ సమావేశమైంది. బుధవారం ఢిల్లీలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన ఈ ఉన్నత స్థాయి భేటీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ తదితరులు హాజరయ్యారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై చర్చ, స్పందించాల్సిన తీరు, భద్రతా చర్యలు.. తదితర అంశాలపై చర్చించారు. దాడి ఘటన గురించి ప్రధాని మోడీకి వివరించిన అమిత్ షా.. కౌంటర్ యాక్షన్ ప్లాన్‌పై చర్చించినట్లు తెలుస్తోంది

**వదిలే ప్రసక్తే లేదు : రాజ్‌నాథ్**

అంతకుముందు జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడిపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. భారత్‌పై కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్నారు. దాడికి భారత్ గట్టి బదులిస్తుందని హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఆ ఉగ్రదాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని, ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. తమ కుటుంబసభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. దాడికి పాల్పడిన వాళ్లను, కుట్ర పన్నిన వాళ్లను బయటకు లాగి తగిన బుద్ధి చెబుతామన్నారు. పహల్గాం ఘటనపై, శ్రీనగర్‌లో భద్రతా చర్యలపై ఆయన ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ త్రిపాఠితో చర్చించిన అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు.

**ఊహాచిత్రాలు విడుదల**

పహల్గాం ఉగ్ర దాడిలో పాల్గొన్న ముగ్గురు టెర్రరిస్టుల ఊహాచిత్రాలను దర్యాప్తు బృందాలు విడుదల చేశాయి. వీరిని ఆసిఫ్ ఫౌజి, సులేమాన్ షా, అబు తాలాగా గుర్తించారు. మూసా, యూనిస్, ఆసీఫ్ అనే కోడ్‌నేమ్‌లు కూడా ఉన్నట్లు తెలిపారు. వీరందరూ జమ్మూకశ్మీర్ కేంద్రంగా పనిచేసే 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'లో సభ్యులు. ఉగ్రదాడి నుంచి బయటపడిన ప్రత్యక్ష సాక్షులు చెప్పిన వివరాల ప్రకారం ఈ చిత్రాలను తయారు చేశారు. టెర్రరిస్టులు పురుషులను వేరు చేసి వారి గుర్తింపులను పరిశీలిస్తున్న సమయంలో బాధితులు వారి ముఖాలను చూశారు. మరోవైపు జమ్మూకశ్మీర్‌లో ఉగ్ర వేట తీవ్రమైంది. బుధవారం తెల్లవారుజామున ఇద్దరు ఉగ్రవాదులను భద్రతాదళాలు కాల్చి చంపాయి.

### ఉగ్రవాదానికి తలొగ్గం : అమిత్ షా

**ఉగ్రవాదానికి భారత్ ఎన్నటికీ తలొగ్గదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఉగ్రదాడి జరిగిన ప్రాంతంలో బుధవారం ఆయన పర్యటించారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి అమిత్ షా నివాళులర్పించారు. 'భారమైన హృదయంతో పెహల్‌గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారికి అంతిమ నివాళులర్పిస్తున్నాను. భారత్ ఉగ్రవాదానికి తలొగ్గదు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని వదిలిపెట్టబోం' అని షా తీవ్రంగా హెచ్చరించారు. బుధవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న అమిత్ షా.. పెహల్గామ్ ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారిని పరామర్శించి ఓదార్చారు. వారి వేదనను విన్నారు. ఈ సందర్భంగా తమ ఆప్తులను కోల్పోయిన వారు కేంద్రమంత్రి ముందు కన్నీటి పర్యంతమయ్యారు. విహారయాత్ర కోసం వస్తే మావాళ్లను పొట్టన పెట్టుకున్నారంటూ రోదించారు. ఘటనకు కారణమైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.**

### నా క్యాంప్ ఆఫీస్ ఎక్కడ..?

- ఏడాది గడుస్తున్నా ఎందుకు కేటాయించలేదు
- అధికారుల తీరుపై మర్రి రాజశేఖర్ రెడ్డి ఫైర్



**చట్టం, మల్కాజిగిరి :** మల్కాజిగిరిలో ప్రభుత్వం క్యాంపు కార్యాలయం కేటాయించకపోవడంతో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినూత్న నిరసన తెలిపారు. జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట ఉన్న చెట్టు కింద కూర్చొని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా ఒక శాశ్వత క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేయాలని ఇప్పటికే ఎన్నిసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా, అధికారుల వద్ద విజ్ఞప్తులు చేసినా ఎలాంటి స్పందన లభించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో చివరికి చెట్టు కిందే తాత్కాలికంగా క్యాంపు కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు స్వయంగా విని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. క్యాంప్ ఆఫీస్ ఎందుకు కేటాయించడంలేదని ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల స్థానిక ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే జీహెచ్ఎంసీ ఆఫీస్ ఎదుట కుర్చీ వేసుకుని కూర్చుంటానని హెచ్చరించారు.

### దోషులను విడిచిపెట్టం

- పాక్ తగిన మూల్యం చెల్లించుకోకతప్పదు
- ఉగ్రదాడులతో భారత్‌ను భయపెట్టలేరు
- బాధిత కుటుంబాలను ఆదుకుంటామన్న కిషన్ రెడ్డి
- ఉగ్రదాడి ఘటనపై బీజేపీ నిరసన ర్యాలీ



**చట్టం, హైదరాబాద్ :** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. పాకిస్థాన్ అసమర్థ నాయకత్వానికి ఈ ఘటన పరాకాష్ఠ అని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద బీజేపీ నేతలు నిరసన చేపట్టారు. అంబేడ్కర్ విగ్రహం వద్ద ఉగ్రదాడి మృతులకు నివాళులర్పిచారు. నల్ల దుస్తులు ధరించి జాతీయ జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. భారత్‌ను దెబ్బతీయాలని పాక్ చూస్తే మూల్యం చెల్లించుకోక తప్పదని కిషన్ రెడ్డి హెచ్చరించారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామన్న ఆయన.. దోషులను విడిచిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఒక వర్గం వారిని టార్గెట్ చేసి జరిగిన దాడిని ప్రపంచమంతా ఖండిస్తోందని కిషన్ రెడ్డి అన్నారు. పాకిస్తాన్ అసమర్థ నాయకత్వానికి ఈ ఘటనకు పరాకాష్ట అన్నారు. అంతర్గత వ్యవహారాన్ని సరిదిద్దుకోలేని స్థితిలో పాక్ ఉందని ధ్వజమెత్తారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఆ దేశం కొట్టుమిట్టాతూ..భారత్‌పై కయ్యానికి కాలు దువ్వుతోందని ఆక్షేపించారు. ఇలాంటి దాడులతో భారత్‌ను భయపెట్టలేరన్నారు. ఏదిఏమైనా దోషులను విడిచిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

### మా దేశం విడిచి వెళ్లండి

- పాక్ పౌరులకు భారత్ 48గంటల డెడ్‌లైన్
- పెహల్గాం ఉగ్రదాడి వెనుక పాక్ హస్తం ఉందన్న కేంద్రం
- అటారీ- వాఘా చెక్‌పోస్టు మూసివేత
- సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలని నిర్ణయం

**చట్టం, ఢిల్లీ :** జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని భారత్ అత్యంత తీవ్రంగా పరిగణించింది. పహల్గాం దాడి నేపథ్యంలో ప్రధాని మోడీ నేతృత్వంలో జరిగిన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పెహల్గాం ఉగ్రదాడి వెనుక పాక్ హస్తం ఉందని పేర్కొన్న కేంద్రం.. ఆ దేశ పర్యటకులు భారత్‌ను వీడాలని తేల్చి చెప్పింది. పాకిస్థాన్ పర్యటకులతో పాటు ప్రత్యేక వీసాదారులు 48 గంటల్లో భారత్‌ను వీడాలని ఆదేశించింది. ఈ మేరకు భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీలో తీసుకున్న నిర్ణయాలను భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాకు వెల్లడించారు. పాక్ పౌరుల్ని భారత్‌లోకి అనుమతించ రాదని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. రాయబార కార్యాలయాల సిబ్బందిని 55 నుంచి 30కి తగ్గించాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. అటారీ వాఘా చెక్‌పోస్టును తక్షణమే నిలిపివేస్తున్నట్లు చెప్పిన కేంద్రం.. పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలని నిర్ణయించిందన్నారు. ప్రత్యేక వీసాలను నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే సరిహద్దు దాటిన వారు మే 1లోగా వెళ్లిపోవాలని మిస్రీ తెలిపారు.

### ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్

- 112 ఓట్లకు పోలైన 88 ఓట్లు
- బీజేపీ, ఎంఐఎం, కాంగ్రెస్ సభ్యులు
- ఓటింగ్‌కు దూరంగా బీఆర్ఎస్
- క్రాస్ ఓటింగ్‌పై కొనసాగుతున్న సస్పెన్స్
- ఎంఐఎంకే మెండుగా గెలిచే అవకాశాలు



**చట్టం, హైదరాబాద్ :** హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 4గంటల వరకు కొనసాగిన ఈ పోలింగ్‌లో మొత్తం 112 ఓట్లకు గాను 88 ఓట్లు పోలయ్యాయి. 81 మంది కార్పొరేటర్లలో 66 మంది కార్పొరేటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. అటు 31 మంది ఎక్స్ అఫిషియో సభ్యుల్లో 22 మంది ఓటు వేశారు. బీఆర్ఎస్ ఓటింగ్‌కు దూరంగా ఉండగా.. బీజేపీ, ఎంఐఎం, కాంగ్రెస్ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆయా పార్టీలకు చెందిన కార్పొరేటర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులంతా ఓటు వేశారు. బీజేపీ ఎంపీలు కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్, లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు రాజాసింగ్, దానం నాగేందర్, శ్రీగణేష్, ఎమ్మెల్యేలు కోదండరాం సహా పలువురు నేతలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ నుంచి గౌతం రావు, ఎంఐఎం నుంచి రాయాజ్ ఉల్ హసన్ పోటీలో ఉన్న విషయం తెలిసిందే. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ పోలింగ్ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

## ఆ కేసును కొట్టేయండి

- హైకోర్టును ఆశ్రయించిన రేవంత్ రెడ్డి
- బీజేపీపై చేసిన వ్యాఖ్యల మీద పరువు నష్టం దావా
- కేసు విచారణ చేపట్టొద్దని కోరిన సీఎం
- కోర్టు హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని వినతి

**చట్టం, హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసు కొట్టివేయాలని పిటిషన్ దాఖలు చేశారు. గతేడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావా వేశారు. బీజేపీకి పరువు నష్టం కలిగేలా రేవంత్ రెడ్డి మాట్లాడారంటూ ఫిర్యాదు చేశారు. కాసం పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు.. విచారణలో భాగంగా సాక్షుల వాంగ్మూలం నమోదు చేసింది. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో చెప్పారని కాసం తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రసంగం ఆడియో, వీడియో క్లిప్పింగ్‌లను సైతం కాసం కోర్టుకు సమర్పించారు. దీంతో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ చేపట్టవద్దని, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అలాగే కోర్టు హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌పై నేడు హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.



**ముగిసిన జపాన్ టూర్**

మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటన ముగించుకొని హైదరాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో ఆయనకు కాంగ్రెస్ నేతలు ఘనస్వాగతం పలికారు. ఈ నెల 16న జపాన్ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి బృందం.. అక్కడి పలు కంపెనీలతో సమావేశమై తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించింది. ఈ క్రమంలో రూ. 12,062 కోట్ల మేర పెట్టుబడులకు ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది

## జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

**చట్టం, ఎల్కతుర్తి :** తెలంగాణ భవన్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బాధితులకు అండగా నిలిచేది గులాబీ జెండా ఒక్కటే అని తెలిపారు. బుధవారం వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనలో మరణించిన భారతీయులకు సభా ప్రాంగణం వద్ద రెండు నిమిషాల పాటు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఏర్పాటుకు ఒక ఉద్యమ సంస్థగా ఏర్పడి.. బోధించు, సమీకరించు, పోరాడు అనే ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణను సాధించాలనే నినాదంతో పురుడు పోసుకున్న పార్టీ టీఆర్ఎస్ అని తెలిపారు. హిమాలయాల స్థాయికి తెలంగాణను తీసుకొచ్చిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. దేశం మొత్తంలో గుర్తింపు తెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్ అని చెప్పారు.

**వెయ్యి ఎకరాల్లో పార్కింగ్**

తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా అని కేటీఆర్ చెప్పారు. రాష్ట్రంలో ఏ వర్గ ప్రజలకు కష్టమొచ్చినా తెలంగాణ భవన్‌కు వస్తున్నారని అన్నారు. జనతా గ్యారేజీ మాదిరిగా ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలందరూ గులాబీ జెండాకు జై కొడుతున్నారని చెప్పారు. రజతోత్సవ సభకు వరంగల్ వేదిక కావడం గర్వకారణమన్నారు. ఎల్కతుర్తి సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా




వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశామని చెప్పారు. 3040 వేల వాహనాలు వచ్చినా ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. 10 లక్షల వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు, వెయ్యికి పైగా వైద్య బృందాలు, 20 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంత చక్కటి ఏర్పాట్లు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

**200 జనరేటర్లను ఏర్పాటు చేశాం**

కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు మీద నమ్మకం లేదని కేటీఆర్ అన్నారు. అందుకే సభ కోసం 200 జనరేటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులందరూ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఎల్కతుర్తి సభ భారీ బహిరంగ సభగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూడాలె.. ఆయన మాట వినాలని ప్రజలు ఉర్రూతలు ఊగుతున్నారని అన్నారు. బండి ఎనక బండి గట్టి పద్ధతిలో పెద్ద ఎత్తున రైతన్నలు వస్తున్నారని తెలిపారు. సభ కోసం 2వేల మంది వాలంటీర్లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

## రేట్ ఎక్కువ..ఆట తక్కువ

- ఐపీఎల్‌లో విఫలమవుతున్న పంత్
- ఒత్తిడికి చిత్తవుతున్న యంగ్ ప్లేయర్
- కెప్టెన్సీ భారమైందంటున్న విశ్లేషకులు
- ఇలానే ఆడితే టీమిడియాలోనూ ప్లేస్ కష్టమే...!

**చట్టం, స్పోర్ట్స్ :** ప్రపంచంలోనే ఐపీఎల్ అత్యంత రిచ్ లీగ్. ఇందులో రిషభ్ పంత్ ఖరీదైన క్రికెటర్. గతేడాది జరిగిన మెగా వేలంలో పంత్‌ను రూ. 27 కోట్లకు లఖ్‌నవూ తీసుకుంది. అద్భుతమైన ఫామ్‌లో ఉన్న నికోలస్ పూరన్‌ను కాదని పంత్‌కు సారథ్య బాధ్యతలు దక్కాయి. మరి ఇలాంటి క్రికెటర్ ఎలాంటి ఆటతీరు ప్రదర్శించాలి? కానీ పంత్ మాత్రం దారుణంగా ఫెయిల్ అవుతున్నాడు. మరోవైపు పూరన్ మాత్రం విధ్వంసకర ఆటతో అదరొట్టేస్తున్నాడు. అత్యధిక పరుగుల జాబితాలో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. పంత్‌తో పోలిస్తే మరే కెప్టెన్ కూడా ఇంతటి దారుణమైన ప్రదర్శన చేయడం లేదనేది కాదనలేని సత్యం. బౌలర్ కమ్ బ్యాటర్ అక్షర్ పటేల్ కూడా పంత్ కంటే ఎక్కువే పరుగులు చేయడం గమనార్హం.

**ఒత్తిడి తట్టుకోలేక..**

ఐపీఎల్‌లో ఆటగాడిగా బరిలోకి దిగితేనే ఒత్తిడి ఎక్కువ. అలాంటిది ఓ జట్టు సారథ్యం వహించడమంటే సాధారణ విషయం కాదు. అదీనూ లక్నో సూపర్ జెయింట్స్ వంటి జట్టుకు కెప్టెన్సీ అంటే కత్తిమీద సామే. ఇతర జట్లకు ఫ్యాన్స్ నుంచి విమర్శలు వస్తాయేమో కానీ.. ఇక్కడ మాత్రం ఓనర్ నుంచే 'క్లాస్'లు తీసుకోవాల్సిన పరిస్థితులను గతంలో చూశామని క్రికెట్ వర్గాలు చెబుతున్న మాట. ఆ ఒత్తిడిని పంత్ తట్టుకోవడంలో విఫలం కావడం కూడా తన బ్యాటింగ్‌పై ప్రభావం చూపిస్తోందనేది కొందరి విశ్లేషణ. విఫలం కావడం తప్పు కాదు.. వాటి నుంచి పాఠాలు నేర్చుకొని విజయవంతం కావడం చేయాలి అనేది మాజీల సూచన. కానీ పంత్ ఈ విషయంలో చాలా వెనుకబడ్డాడు. జట్టు గెలిచినప్పుడు అభినందనలు తెలిపే మేనేజ్‌మెంట్.. ఓటమి ఎదురైనప్పుడు కూడా సపోర్ట్‌గా నిలవాలి. తొలి మ్యాచ్ ఓడినప్పుడు సంజీవ్ గోయెంకా ధైర్యం నింపారు. ఆ తర్వాత పుంజుకొని హ్యాట్రిక్ విజయాలు సాధించింది. ఇక ఢిల్లీతో మ్యాచ్‌లో తనను ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు పంపడంతో తీవ్ర అసహనానికి గురైనట్లు తెలుస్తోంది. ఇదే బౌలర్లపై అనవసరమైన కోపం ప్రదర్శిస్తూ చిరాగ్గా ఉన్నట్లు వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.



**టీమిండియాలోనూ కష్టమే..**

ఇప్పుడు ఐపీఎల్‌లో పరుగులు చేయకపోవడం వల్ల టీమిండియాలో అతడి స్థానంపైనా ప్రభావం పడునుంది. గత టీ20 ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత జట్టులో పంత్ కూడా సభ్యుడే. మొదటి వికెట్ కీపర్‌గా అతడికే అవకాశం దక్కింది.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## ఆత్మీయ భరోసా ఎప్పుడు అందజేస్తారు..... ఏఐకేఎంఎస్



**చట్టం ధర్పల్లి:** ఎన్నికలవేళ తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రైతు కార్మికులకు ఇచ్చిన హామీల్లో ఇప్పటివరకు ఒకటి కూడా అమలు కాలేదని దాంట్లో భాగంగా ఆత్మీయ భరోసా 12వేల రూపాయలు ఎప్పుడు ఇస్తారని ఏఐకేఎం ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రామకృష్ణ ప్రశ్నించారు. బుధవారం ధర్పల్లి మండల కేంద్రంలో రైతు కార్మికులతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతి కార్మికులను అన్యాయం చేస్తున్నాయని, ఇచ్చిన హామీలు నెరవేర్చక మాయ మాటలు చెప్పి పబ్బం గడుపుకుంటున్నాయని, ఇకనైనా వారికి ఆత్మీయ భరోసా ఎప్పుడు అందజేస్తారో తెలుపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఏరియా కార్యదర్శి రమేష్ రైతు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వెలిజర్ల ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయిలో 16వ వార్షికోత్సవ వేడుకలు




**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** వెలిజర్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 16వ వార్షికోత్సవ వేడుకలు భిన్నంగా, భవ్యంగా జరిగాయి. కార్పొరేట్ విద్యాసంస్థల స్థాయిని తలపించే విధంగా ఈ వేడుకలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎంఈఓ మనోహర్, ప్రధానోపాధ్యాయులు ఇమాన్యుయేల్ మాట్లాడుతూ...తరగతి గదిలోనే విద్యార్థుల బంగారు భవిష్యత్తు తీర్చిదిద్దబడుతుంది. విద్యకు తోడు నైపుణ్యాల అభివృద్ధి కూడా అత్యవసరం. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయడమే మా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు, డాన్స్‌లు, డైలాగులు, సాహసిక ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. వాటిని ఎల్సీడీ స్క్రీన్ ద్వారా తల్లిదండ్రులకు చూపించడం విశేషంగా నిలిచింది.పాఠశాలలో ప్రతి నెలా పేరెంట్స్ మీటింగ్ నిర్వహిస్తూ విద్యార్థుల సమస్యలను గుర్తించి పరిష్కరించడం ద్వారా ఉత్తమ పాలనను కొనసాగిస్తున్నామని వారు చెప్పారు. గత విద్యా సంవత్సరం నుంచే గురుకుల ప్రవేశాల్లో ఈ పాఠశాల విద్యార్థులు 100 శాతం విజయాన్ని సాధించారని తెలిపారు. ఇది ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచే సూచికగా మారిందన్నారు.ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన మధ్యాహ్న భోజనం, క్రమశిక్షణతో కూడిన విద్యా విధానం, నైపుణ్యపూరిత శిక్షణ ద్వారా కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించగలుగుతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ వేడుకలో డి.వెంకటేష్ (ఇన్చార్జి హెచ్.ఎం.), శామలమ్మ (ఛైర్మన్), గ్రామ సెక్రటరీ యాదయ్య, జయరాం రెడ్డి, లస్కర్ నాయక్, కే.నర్సింలు, హరిబాబు నాయక్, తిరుపతయ్య, కే.జగన్, అనిమీ గణేష్ గౌడ్, అన్వర్ (ఎక్స్ చైర్మన్), కృష్ణయ్య (ఎక్స్ చైర్మన్), డాక్టర్ రవి తదితర ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## పాహల్గావ్ ఉగ్రదాడికి నిరసనగా బిజెపి ర్యాలీ




**చట్టం ధర్పల్లి:** కాశ్మీర్లోని పహల్గావులో ఉగ్రవాదులు జరిగిన దాడిలో అమాయకులైన వారు ప్రాణాలు కోల్పోయారని వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ బుధవారం సాయంత్రం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జిర్రా మహిపాల్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు స్థానిక గాంధీ చౌక్ నుండి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. గుర్తింపు కార్డులను చూస్తూ హిందువులైన వారిని ఉగ్రవాదులు బలిగొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారత్ తో పెట్టుకుంటే వారికి మూడినట్టేనని, త్వరలో ఉగ్రవాదులు అంతమవుతారని వారు జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో దాసు మల్లన్న మోహన్ గంగాధర్ ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## వేసవి కాలంలో తల్లితండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి



**చట్టం రామగుండం కమిషనరేట్:** పాఠశాలలకు సెలవులు రావడంతో గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ II రవీందర్, ఎస్ఐ రమేష్ విఠల్ నగర్ ఉన్నత ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థుల తల్లితండ్రుల తో సమావేశం నిర్వహించి పలు సూచనలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా సీఐ రవీందర్ మాట్లాడుతూ...పిల్లలను బావుల్లో, అలాగే చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించకండి..అవసరమైతే ఈత నేర్పించాలి అంటే మీరే స్వయంగా వారికి తోడుగా వెళ్లండి. మైనర్ పిల్లలకు మోటార్ సైకిల్ నడపమని వారి చేతికి తాళాలు ఇవ్వకండి. వారికి తాళాలు కనిపించకుండా ఉండేలా జాగ్రత్త తీసుకోండి. మొబైల్ ఫోన్‌లు, ట్యాబ్‌లు వారి చేతికి ఇవ్వకండి. సోషల్ మీడియా వాడకం వలన ప్రమాదం లో పడే అవకాశం ఉంది. తెలియని వారు పంపిన మెసేజ్ లు, ఫోన్ కాల్స్, లింక్ లు ఓపెన్ చేసి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయే అవకాశం ఉందన్నారు. స్నేహితులతో కలిసి సుదూరప్రాంతాలకు పంపకండి. చెడు స్నేహితుల వలన చెడు అలవాట్లకు బానిసలుగా మారి భవిష్యత్తును జీవితాలను నాశనం చేసుకొనే అవకాశం ఉందన్నారు.మధ్యాహ్న సమయంలో ఆరుబయట ఆడుకోవడానికి అనుమతించకండి. ఉదయం,సాయంత్రం వేళల్లో మాత్రమే ఆడుకోవడానికి వారికి అనుమతినివ్వండి.ఇంట్లో పెద్దలతో వారు ఎక్కువ సమయం గడిపేలా చూడండి. వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంప్రదాయాలను నేర్పించాలి. సంప్రదాయ పనులు గురించి వారికి చెప్పాలి. ఇలా పైన పేర్కొన్న జాగ్రత్తలు పాటించినట్లయితే ఈ వేసవి సెలవులు ఇట్టే గడిచిపోతాయి. సంప్రదాయ పనులు చెప్పాలి. పైన పేర్కొన్న జాగ్రత్తలు పాటిస్తే ఈ వేసవి సెలవులు ఇట్టే గడిచిపోతాయి అని సీఐ తల్లితండ్రులకు సూచించారు.ఈ సమావేశం లో స్కూల్ టీచర్స్, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ఇంటర్ లో ఫెయిల్ అయ్యానని విద్యార్థిని ఆత్మహత్య



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** ఇంటర్ ఫస్టియర్ లో ఫెయిల్అయ్యానని మనస్తాపానికి గురైన రెడ్డి పూజ(17) అనే విద్యార్థిని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన భిక్కనూర్ మండల కేంద్రంలో బుధవారం తెల్లవారుజామున చోటు చేసకుంది. తల్లిదండ్రులు లేకపోవడంతో నానమ్మతో పాటు ఉంటున్న పూజ కామారెడ్డిలోని ఆర్యభట్ట జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదివింది. మంగళవారం వెలువడిన ఫలితాల్లో పూజ ఫెయిల్ అయ్యింది. అదే రోజు నానమ్మ ఊరిలో లేకపోవడంతో దగ్గరలోనే ఉన్న తన పెద్ద ఇంటికి వెళ్లి పూజ నిద్రించింది. ఆ సందర్భంలో తాను ఫెయిల్ అయ్యానని తన పెద్దకు చెబుతూ పూజ రోదించగా, పర్వాలేదు మళ్లీ పరీక్షలు రాస్తే పాసవుతావని ఆమె ధైర్యం చెప్పింది. ఆ తరువాత ఇద్దరు నిద్రించారు. బుధవారం తెల్లవారుజామున నిద్రలేచిన పూజ ఇల్లు, వాకిలి ఊడ్చి వస్తానని తన పెద్దమ్మకు చెప్పి వెళ్లింది. ఎంతకీ రాకపోవడంతో ఆమె పెద్దమ్మ ఇంటికి వెళ్లి చూడగా పూజ ఆత్మహత్య చేసుకుని కనిపించడంతో ఆమె బోరున విలపించింది. పూజ నిప్పంటించుకోవడంతో అక్కడే ఉన్న ఆమె పుస్తకాలు సైతం దగ్ధమయ్యాయి. నాన్న చనిపోగా, తల్లి వదిలేసి వెళ్లడంతో పూజ తన నానమ్మ వద్ద ఉంటోంది. మనవరాలు తనను ఒంటరిని చేసి వెళ్లిపోయిందని పూజ నానమ్మ రోదించడం అక్కడ ఉన్న వారిని కలిచివేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

# మంథని సబ్ రిజిస్టారర్ పై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు...

**ఇనుముల సత్యనారాయణ,**
**బి. ఏ.,ఎల్ ఎల్. బి, న్యాయవాది**

**చట్టం రామగుండం కమిషనరేట్:** పెద్దపల్లి జిల్లా మంథని ఇంచార్జి సబ్ రిజిస్టారర్ ముజిబర్ రెహ్మాన్ పై మంథని పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదు అయింది . వివరాల్లోకి వెళితే.... మంథని మున్సిపల్ పరిధిలోని ఎస్. ఆర్. కె. అపార్ట్మెంట్ ఏరియాలోని , ఎరుకల గూడెం లో పడావు పడ్డ భూమిని ప్రభుత్వ భూమా లేక పట్టా భూమా అని నిర్ధారణ లేకుండానే, ఎటువంటి లింక్ దస్తావేజులు లేకుండానే,సర్వే నంబర్ పేర్కొనకుండా,రేకుల షెడ్ ఉన్న స్థలాన్ని ఖాళీ స్థలంగా పేర్కొంటూ ప్రభుత్వ,మున్సిపల్ అదాయానికి గండి కొట్టి కొందరు పక్కనే ఉన్న తమ ఇంటి నంబర్ వేసి బహిరంగ మార్కెట్ లో దాదాపు 50 లక్షల రూపాయలు విలువ చేసే రెండు గుంటలకు పైగా ఉన్న విలువైన స్థలాన్ని రెండు గిఫ్ట్ డీడ్ ల పేరిట మంథని సబ్ రిజిస్టారర్ రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారం పై, జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ లపై జిల్లా నుండి రాష్ట్ర స్థాయి అధికారుల వరకు పలు ఫిర్యాదులు వెళ్లడం జరిగింది.ఈమేరకు రాష్ట్ర స్థాయి అధికారుల నుండి వచ్చిన ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ విచారణ జరిపి "మంథని సబ్ రిజిస్టారర్ ముజిబర్ రెహ్మాన్ ఉద్దేశ్యపూర్వకంగా ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించే విధంగా ఉండడమే కాకుండా విధులలో మోసపూరితంగా, దురుద్దేశ్య పూర్వకంగా విధులు నిర్వహించినందుకు,రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత కూడా రెవెన్యూ శాఖకు అట్టి భూమిపై వివరాలు కోరడం, ఆతరువాత అట్టి గిఫ్ట్ డీడ్ దస్తావేజుల రద్దుకు చలాన్,రద్దు దస్తావేజు తయారు చేయడంతో పాటు భాధ్యతయుతమైన ప్రభుత్వ అధికారి అయి ఉండి సమస్యలను సృష్టించినందుకు కేసు ఫైల్ చేయవలసిందిగా" పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గారు మెమో నంబర్ A3/1505/2024,తేది :11042025 రోజున ఒక మెమో జారీ చేసినారు.దీని క్రమముగా జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఇట్టి మెమో ఆధారంగా మంథని సబ్ రిజిస్టారర్ పై కేసు నమోదు చేయాలని మంథని మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ ఈనెల 16వ తేదీన లేఖ నంబర్ A1/06/2025 ప్రకారం మంథని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అదేరోజు క్రైం నంబర్(ఎఫ్. ఐ. ఆర్ )90/2025 ప్రకారం మంథని సబ్ రిజిస్టారర్ ముజిబర్ రెహ్మాన్ పై భారతీయ న్యాయ సంహిత (BNS)316(2),318(4) నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద మంథని పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కాగా అట్టి ఎఫ్. ఐ. ఆర్. ప్రతి ఇటీవల కోర్టుకు రావడంతో కేసు నమోదు విషయం బయటకు తెలిసింది.కాగా వారం కింద కేసు నమోదు అయిన సదరు సబ్ రిజిస్టారర్ ప్రతిరోజూ విధులకు హాజరు కావడం, పలు దస్తావేజులు కూడా రిజిస్ట్రేషన్ చేయడం విశేషం...!! గతంలో కొందరిపై కక్ష సాధింపుతో పిటిషన్లు ఇవ్వగానే ఎలాంటి విచారణ లేకుండానే క్షణాల్లో రాజకీయ ప్రేరేపిత కేసులు నమోదు కాగానే కొందరూ అతి ఉత్సాహంతో, ఎవరినో మెప్పించేందుకు, విష ప్రచారం చేసి డ్యామేజ్ కలిగించాలని, నమోదు అయ్యే అన్ని కేసుల గురించి, ప్రజలను జాగృతం చేసే కేసుల గురించి ప్రచారం, తగు సమాచారం ఎప్పుడు ఇవ్వని వారు, తమకు ఇష్టం ఉన్న కేసుల గురించి మాత్రం ప్రెస్ గ్రూప్ లు, సోషల్ మీడియాలో తమ సొంత టైటిల్స్ తో హల్చల్ చేసిన వారు ప్రస్తుతం ఒక ప్రభుత్వ అధికారిపై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు అయి, ప్రజలను, ఉద్యోగులను జాగృతం చేసే, జాగ్రత్తలు చెప్పే కేసు అయి వారం రోజులు గడుస్తున్న కేసు విషయం బయటకు చెప్పక మౌనం వహించడం వెనుక మతలబు ఏమిటి అన్న విషయంతో పాటు...చట్టం దృష్టిలో అందరూ సమానం అంటే ఇదేనా అన్నది కొన్ని మీడియాలు, సదరు పెద్ద సార్లే ప్రజలకు సమాధానం చెప్పాలి...!!అక్రమ రిజిస్ట్రేషన్ జరిగిన యవ్వారంలో ప్రభుత్వాన్ని మోసం చేసి,ప్రభుత్వ అదాయానికి గండి కొట్టి, తప్పుడు సమాచారంతో గిఫ్ట్ డీడ్ పేరిట రిజిస్ట్రేషన్ చేసిన, చేసుకొన్న, భాద్యులైన వ్యక్తులను కూడా కేసులో నిందితులుగా చేర్చాలని, కేసు నమోదు అయిన సదరు సబ్ రిజిస్టారర్ ను వెంటనే అరెస్ట్ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని,అట్టి స్థలంలో మున్సిపల్, ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా నిర్మించిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి, ఎవరికీ సంబంధం లేని అట్టి స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సంబందిత అధికారులను కోరడం జరుగుతుంది.


FIRST INFORMATION REPORT
(Under section 173 and 176 BNSS)
T.S.P.M. Orders 470,500
1. District Ramagundam P.S. Manthani Year 2025 FIR No. 90/2025 Date 16-04-2025
2. Acts & Section(s): 316(2),318(4) BNS
3. a) Occurrence of Offence: Day Thursday Date & Time From 06-02-2025 11:00:00
b) Information Received at P.S.: Date & Time 16-04-2025 17:00:00
General Diary Reference: Entry No 17 Date & Time 16-04-2025 17:00:00
4. Type of Information: Written
5. Place of Occurrence:
a) Distance and Direction From P.S.: 1, North-East
b) Address Place Sub-Registrar's Office, Manthani Area/Mandal Manthani Street/Village Manthani
City/District Ramagundam State Telangana
6. Complainant / Informant:
a) Name Manohar N
b) Father's /Husband's Name Rajireddy
c) Date/Year of Birth Age 35 Years
d) Nationality India e) Caste Reddy
g) Occupation Govt. official Gazetted Mobile No. 9160222224
h) Address House No NTPC Area/Mandal Ramagundam Street/Village Ramagundam
City/District PEDDAPALLI State TELANGANA
7. Details of known/suspected/unknown accused with full particulars:
Serial No : 1
a) Name Mujibur Rehman
c) Occupation e) Gender Male
f) Age Nationality India
g) Address House No Manthani State TELANGANA
Physical features, deformities and other details of the Suspect:

| S. No. | Sex | Date/Year of Birth | Build | Height (cms) | Complexion | Identification Marks(s) |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | Male | | | | | |

## మెగా జాబ్ మేళాను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి




**చట్టం, శంషాబాద్ :** ఉన్నత చదువులు అభ్యసించి ఉద్యోగాలు దొరక్క నిరాశ్రయులుగా ఉండి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో ప్రముఖ వ్యాపారవేత్త, సామాజికవేత్త, కందకట్ల సిద్ధు రెడ్డి ఆధ్వర్యంలో రాజ్ మహల్ ఫంక్షన్ హాల్ లో బుధవారం పెద్ద ఎత్తున జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 100 కంపెనీలు పాల్గొనే ఈ జాబ్ మేళాకు అధిక సంఖ్యలో నిరుద్యోగులు తరలిరావాలని సిద్ధి రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు నిరుద్యోగ యువతీ యువకులు వేల సంఖ్యలో రాజ్ మహల్ లో జరిగిన జాబ్ మేళా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కందికట్ల సిద్ధు రెడ్డి జాబ్ మేళాను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎర్రటి ఎండలో వచ్చే నిరుద్యోగ యువతీ యువకులకు మజ్జిగ మంచినీళ్లు ఇతర సౌకర్యాలను సిద్ధు రెడ్డి కల్పించారు. సిద్ధు రెడ్డి ముందస్తుగా చెప్పిన ప్రకారం నిరుద్యోగ యువతీ యువకులు తమ క్వాలిఫికేషన్ సంబంధించిన సర్టిఫికెట్లతో ఈ జాబ్ మేళాకు హాజరయ్యారు. సుమారు 100 కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు ఈ జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటినుంచి సామాజిక సేవా దృక్పథం కలిగి ఉన్న సిద్ధు రెడ్డి నిరుద్యోగ యువతీ యువకులు ఉన్నత చదువులు చదివి జాబులు దొరకక తమ జీవితాలు విడుదల కాకుండా ఉండాలన్న లక్ష్యంతో ఈ జాబ్ మేళా ను చేపట్టారు. ఈ జాబ్ మేలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేందుకు శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు ఇతర ప్రాంతాల నుంచి నిరుద్యోగ యువతీ యువకులు భారీ సంఖ్యలో హాజరై తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఎస్ఎస్సి ఇంటర్ డిగ్రీ చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు పలు కంపెనీలలో ఉద్యోగ అవకాశాలను కల్పించారు. ఇకపోతే సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులలో నుంచి బయోడేటాలు స్వీకరించిన కంపెనీలు త్వరలోనే వారిని పిలిపించి ఆయా సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కనిపిస్తారని కంపెనీ నిర్వాహకులు పేర్కొన్నారు. మంచిగా చదువుకొని జాబు లేక తమ జీవితాలను పాడు చేసుకోవద్దు అన్న ఉద్దేశంతో యువతి యువకులకు ఉద్యోగ ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని కందకట్ల సిద్ధు రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగపడే వారిని ప్రోత్సహించడంలో తనకు ఎంతో సంతోషం ఉందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సందర్భంగా జాబ్ మేళాలో పాల్గొన్న నిరుద్యోగ యువతీ యువకులు ఆయా కంపెనీలలో నిర్వాహకులు సెలెక్ట్ చేసి జాబ్ కల్పిస్తామని హామీ ఇవ్వడంతో సంతోషంతో తమ సర్టిఫికెట్లు జిరాక్స్ అలాగే బయోడేటాను కంపెనీల నిర్వాహకులకు అందజేసి అనేక సామాజిక సేవ కార్యక్రమాల్లో పాల్గొని నిర్వహించి చేపట్టిన కందకట్ల సిద్ధు రెడ్డి, ఎంతో ఖర్చుతో కూడుకున్న జాబ్ మేళా కార్యక్రమాన్ని సైతం లెక్కచేయకుండా ఏర్పాటు చేసినందుకు ప్రజలు ఆయన కృషిని అభినందిస్తున్నారు. అంతకుముందు మెగా జాబ్ మేళాకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని కలిగి ఉండాలని వారందరికీ ప్రముఖ వ్యాపారవేత్త కందికట్ల సిద్ధు రెడ్డి ఆదర్శమని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు సిద్ధు రెడ్డి తన బుధ స్కందాలపై వేసుకొని సొంత డబ్బులతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని సిద్ధు రెడ్డిని కొనియాడారు. మెగా జాబ్ మేళాలో అనేకమంది ఎలిజిబుల్ అయి ఉద్యోగ అవకాశాలను సంపాదించుకున్నందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని సిద్ధు రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రాజ్ మహల్ లో ప్రారంభించిన మెగా జాబ్ మేళా ఉదయం 9 గంటల నుంచి రెండు గంటల వరకు నిర్విరామంగా జరిగింది. సందర్భంగా పత్రికా మిత్రులు యువతి యువకులను జాబు వచ్చిందా అన్న విషయాన్ని అడగగా వారు తాము పలు కంపెనీలు తమల్ని ఎంపిక చేశారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గణేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి




**చట్టం ధర్పల్లి:** విద్యార్థులు చదువుకునే దశ నుంచే తమకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలని మండల అభివృద్ధి అధికారి బాలకృష్ణ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ధర్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఎంపీడీవో, ఎంఈఓ లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించారని వారు గుర్తు చేశారు. తాము కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివామని ప్రభుత్వ పాఠశాలలో చదవడం చిన్నతనంగా భావించొద్దని, ప్రభుత్వ పాఠశాలల్లోనే సుశిక్షితులైన ఉపాధ్యాయులు, ప్రభుత్వం ఉచితంగా అందించే పుస్తకాలు ,యూనిఫాంలు మధ్యాహ్న భోజనం,ఆటల క్రీడా మైదానాలు ఉంటాయని, విశాలమైన దృక్పథం కలిగి ఉండాలని సూచించారు.ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకెళ్లాలని లక్ష్యం ఉన్నవారు భవిష్యత్తులో అభివృద్ధి చెందుతారని అన్నారు.ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్థులు పాఠశాల వార్షికోత్సవాన్ని తమ నాటికలు నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాల తో అలరించారూ. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రమేష్ కుమార్ ప్రధానోపాధ్యాయులు k.విజయ ఉపాధ్యాయులు నారాయణ, సత్యం, ఉపాధ్యాయుల బృందం విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ధర్పల్లికి ఎమ్మెల్యే భూపతిరెడ్డి రాక..



**చట్టం ధర్పల్లి:** ధర్పల్లి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి గురువారం ఉదయం 8:30 నిమిషాలకు మండలానికి వస్తున్నట్లు, పార్టీ అధ్యక్షుడు చిన్న బాలరాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్పల్లి ,సీతయ్యపేట్, వాడి, ఓన్నాజిపేట్ ,నడిమి తండా, మద్దుల్ తండా ,తదితర గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ఉంటాయని, మండల అధికారులు నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని అయినా పిలుపునిచ్చారు.

## ఇన్‌ఛార్జి జిల్లా విద్యాశాఖ అధికారిగా అశోక్ ..



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** నిజామాబాద్ డీఈవో అశోక్‌కు కామారెడ్డి ఇన్‌ఛార్జిగా బాధ్యతలు అప్పగించారు. దీంతో బుధవారం ఆయన విధుల్లో చేరారు. కామారెడ్డి డీఈవో రాజు వచ్చేనెల 10 వరకు సెలవుపై వెళ్లారు. అప్పటివరకు ఇన్‌ఛార్జి డీఈవోగా అశోక్ కొనసాగనున్నారు.

## ఉగ్రదాడి హేయమైన చర్య..



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్ లో పౌరులపై ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య అని బీజేవైఎం నాయకులు పేర్కొన్నారు. దాడిని ఖండిస్తూ బుధవారం ఆర్అర్ చౌరస్తాలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. పాకిస్థాన్కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకుడు కార్తీక్, జగదీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. పహల్గామ్ లో పౌరులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు అన్నారు. ఉగ్రదాడిని నిరసిస్తూ జిల్లా బుధవారం కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్, నరేందర్, సంతోష్ రెడ్డి, సురేష్, ప్రవీణ్, మహేష్, రాజేష్, భూమేష్, రాజ గోపాల్, బలమని, గుణేందర్, లక్ష్మిపతి, రవీందర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## గాండ్ల సంఘం జిల్లా కమిటీ ఏర్పాటు..



**(చట్టం ప్రతినిధి కామారెడ్డి):** కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా గల గాండ్ల కులస్తులందరూ కలిసి సదాశివ నగర్ మండల కేంద్రంలో గల ఫంక్షన్ హాల్ లో సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికలు నిర్వహించడం జరిగింది ఈ ఎన్నికలలో జిల్లా అధ్యక్షులు గా గాండ్ల రవీందర్ ధర్మారావుపేట జిల్లా అధికార ప్రతినిధిగా రాసుమల్ల తిరుపతి, కోశాధికారిగా కుర్లెపు లింగం ప్రధాన కార్యదర్శిగా గాండ్ల భూషణ్ గౌరవాధ్యక్షులుగా చౌడారపు రాజు ఎన్నికలలో గెలుపొందడం జరిగింది. వీరందరికీ గాండ్ల సంఘం కులస్తులు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఎన్నికలలో రాష్ట్ర అధ్యక్షుడైన ఇందల్వాయి కిషన్ పాల్గొనడం జరిగింది.

## పహేల్గావ్ లో ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులకు నివాళులు



**చట్టం, సిద్దిపేట ప్రతినిధి :** జమ్ము కాశ్మీర్ పహేల్గావ్ లో ఉగ్రవాదుల దాడిలో పలువురు పర్యాటకుల మరణం పట్ల సిద్దిపేట మున్సిపల్ చైర్పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పట్టణ 24వ వార్డులోని శ్రీ సాయి విగ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో చేపట్టినటువంటి కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొని వారికి సంతాపాన్ని తెలియజేశారు. జమ్మూకాశ్మీర్ లో 27 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అని అన్నారు. ఈ సందర్భంగా శోకతప్తులైన వారి కుటుంబసభ్యులకు మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రాజనర్సు వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలు

**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మండలం కోమన్ పల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నతశాల 50 వసంతాల గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నేను పుట్టి పెరిగిన ఊరి యొక్క స్కూల్లో ముఖ్య అతిథిగా హాజరైనందుకు ఎంతో ఆనందంతో ఉప్పొంగి గర్విస్తున్నాను అన్నారు. అంతేకాదు ఈ స్కూల్లో ప్రతి ఉపాధ్యాయుడు ఎంతో కష్టపడి విద్యార్థులని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. కావున గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లలని ఇదే స్కూల్లో జాయిన్ చేయాలని మనవి చేస్తున్నానన్నారు. ఈ స్కూలుకి అవసరమైన ఎటువంటి సహాయ సహకారాలు అయినా అందిస్తానని ఈ స్టేజి మీద నుంచి ప్రకటిస్తున్నానన్నారు. అంతేకాదు ఈ స్కూల్లో ప్రతిభ చూపెట్టి ఉన్నత చదువులు చదివే విద్యార్థులకి 25వేల రూపాయలు బహుకరిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో చదువుల్లో ఆటల్లో ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు తన చేతుల మీదుగా మెడల్స్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కవిత, గోపాల్, వినోద్ కుమార్, జి.చిన్నయ్య, జె.వినోద్, భగవత్ రావు, రాఘుసుధ, నాగరాజు, లక్ష్మిబాయి, విడిసి సభ్యులు మంగలి గంగాధర్, గొల్ల అశోక్, బండారి గంగాధర్, సకాలి బుచ్చన్న, రాజన్న, ముత్తెన్న, కటికె రాజు, మాదిగి రాజన్న, కుమ్మరి గంగాధర్, ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, అభిమానులు పాల్గొన్నారు.



చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

CHATTAM NEWS

నిజామాబాద్
గురువారం
24.04.2024



# ప్రతిదీ రాజకీయం కాదు.. అభివృద్ధి చెయు

- సోషల్ మీడియా కే పరిమితమైన ఆర్మూర్ ఎమ్మెల్యే
- గెలిచిన నాటి నుండి ఆర్మూర్ నియోజకవర్గాన్ని కన్నెత్తి చూడలే
- సోయిలేని మాటలు మానుకో అంటూ హెచ్చరించిన వినయ్ రెడ్డి



**చట్టం ఆర్మూర్:** ప్రోటోకాల్ కి పరిమితమైన ఎమ్మెల్యే ఆర్మూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక సోయి లేని మాటలు మాట్లాడుతున్నాడని ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ మునిసిపల్ పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో గల పివిఆర్ భవన్ లో బుధవారం రోజు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 నెలల కాలం నుండి కాంగ్రెస్ ప్రభుత్వ ఆదేశాను సారం ప్రజలతో తత్సంబంధాలతో ముందుకు వెళ్తూ, ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు తోడ్పాటు ను అందిస్తున్నానని అన్నారు. గడిచిన 10 ఏండ్లు జీవన్ రెడ్డి, ఆగడాలకు ప్రజలు భయ ఆందోళనకు గురయ్యారని అన్నారు. సోషల్ మీడియాలో మాత్రమే కనిపించే రాకేష్ రెడ్డి, బోగస్ కంపెనీ అని ప్రజలు ఇప్పటికే తేల్చారన్నారు. పేద ప్రజలను, కుల సంఘాలను ఇంటి గేటు లోపలికి రానివ్వవనే పేరు సార్థకమైందని అన్నారు. ప్రతిదీ రాజకీయ కోణంలోనే ఆలోచించడం కాదని దమ్ముంటే ఎంపీ అరవింద్, కిషన్ రెడ్డి, బండి సంజయ్ లతో వాదించి కేంద్ర ప్రభుత్వ నిధులు తేవాలని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన మాటల ప్రకారం ఒక్క రూపాయి కే వైద్యం, గ్రామానికి 10 ఇండ్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. గతంలో నియోజకవర్గం లోని వెల్మల్ గ్రామాన్ని దత్తత తీసుకున్న ఎంపీ ధర్మపురి అరవింద్, ఒక కోటి నిధులు వెచ్చించారన్నారు.15 నెలల కాలంలో ఆర్మూర్ నియోజకవర్గం లోని ప్రతి గ్రామాన సుమారు 50 లక్షల నిధులు పైనే తెచ్చానన్నారు. అంకాపూర్ విడీసీ సభ్యులు ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ ను తమ గ్రామానికే తెచ్చే విధంగా చేయాలని నా దృష్టికి తీసుకువచ్చారన్నారు. నిజామాబాద్ జిల్లాకు అమలైన నవోదయ స్కూల్ అంకాపూర్ కు వచ్చేలా ఎంపీ అరవింద్, ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి చేయాలని చెప్పానన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో గెలిచిన నాటి నుండి నియోజకవర్గాన్ని కన్నెత్తి చూడలేదని, బోగస్ సోయిలేని మాటలు మాట్లాడొద్దన్నారు. ఆర్మూర్ అభివృద్ధిలో నీ వంతు పాత్ర పోషించాలని హెచ్చరించారు. ఆర్మూర్ పట్టణానికి 32.57 కోట్లు, 14.25 కోట్లు, 4 కోట్ల నిధులు మినీ ట్యాంక్ బండ్ మొత్తం కలిపి 50కోట్ల 82 లక్షల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ పట్టణానికి టియుఎఫ్ఐడిసి నిధుల కింద నేను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుని సంప్రదించి గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో రద్దయినటువంటి టియుఎఫ్ఐడిసి నిధులను రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రివర్యులు ప్రస్తుత బోధన్ శాసనసభ్యులు ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి, లను సంప్రదించి ఇట్టి నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తో మళ్లీ తిరిగి నిధులను రాష్ట్ర ప్రభుత్వము నుండి ఆర్మూర్ పట్టణానికి నిధులు మంజూరు చేయించిన నేను. ఇటు నిధులను నేను గత సంవత్సరం నవంబర్ మాసంలో మినిస్టర్ తో మాట్లాడి నేను నిధులు తీసుకొస్తే రాకేష్ రెడ్డి, ఈ సంవత్సరం జనవరిలో లెటర్ పెట్టి నేను తీసుకువచ్చినా అని గొప్పలు చెప్పుకుంటూ తిరుగుతున్నాడన్నారు. ఇటువంటి నేత ఆర్మూర్ కి దొరకడం మనం చేసుకున్న దౌర్భాగ్యం అన్నారు. నేను జీవో కపిలతో సహా పాత్రికేయ మిత్రులకు చూపించిన అన్నారు వినయ్ రెడ్డి. ఎంఎల్ఏ రాకేష్ రెడ్డి మొబైల్ ఫోన్ కి వచ్చే ఓటిపి లాంటి వాడు అని వన్ టైమ్ ఎమ్మెల్యే అని అన్నారు. రానున్న రోజులలో గ్రామ గ్రామాన ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా ప్రజలే నిరసన కార్యక్రమాలు చేపడతారని చెప్పారు.

## విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డుల అందజేత




**చట్టం, శంకరపట్నం :** శంకరపట్నం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సరిత 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులకు ఎస్ ఏ 2 పరీక్షల ప్రోగ్రెస్ కార్డులను వారి తల్లిదండ్రుల సమక్షంలో బుధవారం అందజేశారు. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల తో నిర్వహించిన ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ వి. సరిత వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను మరియు 100 శాతం హాజరు కనబరిచిన విద్యార్థులను అభినందించారు. బహుమతులు మరియు ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు.తరగతుల వారీగా మొదటి మరియు రెండవ స్థానాలు పొందిన 6వ తరగతి, ప్రథమ స్థానం ఎస్ ఉదయశ్రీ,, ఉమీజ ఇరామ్,ద్వితీయ స్థానం ఎం కీర్తన, జయదీక్షిత 7వ తరగతి ప్రథమ స్థానం,ఎం హర్షిత, కె ఆరాధ్య,ద్వితీయ స్థానం పి అలేషిత, 8వ తరగతి ప్రథమ స్థానం జి స్వాతి, ఎస్ రక్షిత,ద్వితీయ స్థానం: ఐ అక్షర, బి హర్షవర్ధన్, 9వ తరగతి,ప్రథమ స్థానం: ఐ. ఇందు, టి హర్షిత,ద్వితీయ స్థానం: కే తేజేశ్వర్, ఈ సంకీర్తన 100శాతం హాజరు సాధించిన విద్యార్థులు: ఆర్ శివాని, జి గీతిక రెడ్డి, ఎం సహస్ర, కే వైష్ణవి, బీ మని సాయి. ఈ సమావేశంలో తల్లిదండ్రులు తమ సందేహాలను ఉపాధ్యాయులతో చర్చించారు.రాబోయే విద్యా సంవత్సరంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు విద్యార్థుల భవిష్యత్తు గురించి ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు వివరించారు. విద్యార్థులు కూడా ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేశారు. ప్రిన్సిపాల్ వి. సరితతో పాటు ఉపాధ్యాయులు ప్రభాకర్, రాజు, శివశంకర్, సతీష్, మహేందర్, మధుకర్, కనకలక్ష్మి, నాగమణి, స్వప్న, అనిత, రజిత, వనజ, రమణారెడ్డి, సంపత్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు



**చట్టం శివ్వంపేట :** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన వర్రెమల్లేష్ యాదవ్ పద్మ దంపతుల కుమారుడు మహేష్ యాదవ్ హారిక, నూతన వధూవరులైన సందర్భంగా పలువురు ప్రముఖులు బంధుమిత్రులు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. నూతన వధూవరులైన మహేష్ యాదవ్ హారిక దంపతులను ఆశీర్వదించిన వారిలో మెదక్ పార్లమెంటు కాంటెస్ట్ అభ్యర్థి లీల మధు నర్సాపూర్ ఎమ్మెల్యే కాంటెస్ట్ అభ్యర్థులు ఆవుల రాజిరెడ్డి మురళి యాదవ్ మాజీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ శివ్వంపేట మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా,శివ్వంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొడ్డు రవి గౌరవ అధ్యక్షులు ఇసు గారి మల్లేష్. నాయకులు ఇసు గారి శ్రీనివాస్, వారాల గణేష్ గౌరీ శంకర్, కమలయ్య గారి వెంకటేష్, బుర్ర మురళి గౌడ్ పెద్దపులి సతీష్ , దానబోయిన కృష్ణ, వంజరి గౌరీ శంకర్,, షేక్ అలీ,, బిజిలిపురం సత్తయ్య, ఇసు గారి అరుణ్, వజ్ర శ్రీనివాస్, ఇసారపు రాజు,ఈసారపు శోభన్ గౌడ్, సరిగారి హరికృష్ణ. బాసంపల్లి ప్రభు లింగం గౌడ్, సోను, కొత్తపేట నాగేష్, చాకలి భరత్, కార్తిక్ యాదవ్, లస్కరి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన శ్రీనిధి



**చట్టం శివ్వంపేట :** రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం వెలువడిన ఇంటర్మీడియేట్ పరీక్ష ఫలితాలలో మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన బండారి శ్రీనిధి అత్యధిక మార్కులు సాధించి టాపర్ గా నిలిచారు. పిల్లుట్ల గ్రామానికి చెందిన బండారి నగేష్, అనిత దంపతుల కూతురు శ్రీనిధి చిన్నప్పటి నుండి పాఠశాల విద్యలో ప్రతిభ కనబరుస్తూనే మంచి మార్కులు సాధిస్తూ అందరిలో శబాష్ అనిపించుకునేది. పదో తరగతి ఫలితాలలో కూడ అత్యధిక మార్కులతో ఆధరగొట్టింది. ప్రస్తుతం పఠాన్ చేరు మండలం ముత్తంగి మహాత్మా జ్యోతిభా పూలే ప్రభుత్వ కళాశాలలో చదువుతూ ఇంటర్ ఫలితాలలో 928 అత్యధిక మార్కులు సాధించి శబాష్ శ్రీనిధి అనిపించుకున్నారు. అధిక మార్కులు సాధించి గ్రామానికి, కన్న తల్లిదండ్రులకు మంచి పేరును సంపాదించి పెట్టినందుకు శ్రీనిధి గ్రామస్తులు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్ లో మరింత ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు.

## ఇంటర్ ఫలితాల్లో మెరిసిన పేదింటి విద్యాకుసుమం రమ్య



**చట్టం, వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదలైన ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో పూడూరు మండలం, కంకల్ గ్రామానికి చెందిన ఉప్పగుంట రమ్య 950 మార్కులు సాధించి గ్రామానికి ఆదర్శంగా నిలిచింది. రమ్య తండ్రి అంజయ్య చిన్నపాటి వ్యవసాయం చేస్తూ పిల్లలను చదివిస్తున్నాడు. రమ్య 2023వరకు కంకల్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివి పబ్లిక్ పరీక్షలలో మండల టాపర్ గా నిలిచింది. ఇంటర్ చేవెళ్ల ప్రభుత్వ బీసీ రెసిడెన్షియల్ కాలేజీ లో సీటు సాధించి ప్రైవేట్ కాలేజిలతో పోటీ పడుతూ 950 మార్కులు సాధించి ప్రభుత్వ కాలేజిల్లో చదివే వారందరికీ ఆదర్శంగా నిలిచింది. విద్యార్థిని రమ్య మాట్లాడుతూ... 950 మార్కులు రావడం చాలా సంతోషంగా ఉందని అలాగే తల్లిదండ్రుల నమ్మకం మరియు ప్రభుత్వ ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఉండడం వల్లే తను బాగా చదుతున్నానని తెలిపింది.

## ఉగ్రవాదులను వదిలిపెట్టం
## మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ




**చట్టం, ఇందల్వాయి :** ఇందల్వాయి మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిన్నటి రోజున జమ్ము కాశ్మీర్ లోయలో జరిగిన ఉగ్రవాదుల నరమేధం పర్యాటకులపై కాల్పులు జరిపిన సంఘటనపై పూర్తిగా స్పందిస్తూ ఇలాంటి సంఘటనకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారి ఆత్మకు శాంతి చేకూరాలని అంబేద్కర్ వద్ద మౌనం పాటించి వారి యొక్క ఆత్మకు శాంతి చేకూరాలని పాకిస్తాన్ డౌన్ డౌన్ అని నినాదాలు చేస్తూ పాకిస్తాన్ హటావో భారత్కు బచావో అని నినాదాలు చేస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందల్వాయి గ్రామ అధ్యక్షులు అశోక్ గన్నవరం మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి భాస్కర్ చరణ్ శ్రావణ్ వాసు మండల నాయకులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తున్నాం



**చట్టం, శివ్వంపేట :** భారతదేశంలో సేద తీరడానికి సుందరమైన కాశ్మీరాన్ని కనులరా వీక్షించడానికి కాశ్మీర్ కు విచ్చేసిన దేశంలోని పర్యాటకులు, విదేశీ టూరిస్టులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని బీఆర్ఎస్ పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ జిల్లా పరిషత్ ప్రణాళిక సంఘం సభ్యులు, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ అన్నారు. బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ.. కాశ్మీర్ ఆనంతనాగ్ జిల్లా పహల్గంటిలో మంగళవారం పర్యాటకులపై ముష్కరులు జరిపిన కాల్పులలో 28 మంది మరణించడం దారుణమని అన్నారు. విదేశీ పర్యాటకులు, అమాయక పౌరులపై ఉగ్ర మూకలు దాడి చేయడం భయంకరమైనదని, క్షమించరానిదని వారు మండిపడ్డారు. దేశ భద్రతకే ముప్పు వాటిల్లే విదంగా ఉగ్రవాదులు జరిపిన కాల్పులు భద్రత బలగాల వైఫల్యంగా భావించక తప్పదని అన్నారు. ముష్కరుల కాల్పులలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూనే, దాడిలో గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడుని కోరుకుంటున్నామన్నారు. దాడిని ఖండిస్తూనే ఈదారుణానికి పాల్పడిన వారిని చట్టం ముందు దోషులుగా నిలబెట్టాలని, మృతుల కుటుంబాలను,గాయపడిన వారిని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ఇన్చార్జి ఎంపీడీవోగా చంద్రబోస్



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో ఎంపీఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఇన్చార్జి ఎంపీడీవోగా యు.సుభాష్ చంద్రబోస్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన ఎండి హుస్సేన్ చనిపోవడంతో చంద్ర బోస్ కు ఎంపీడీవో గా అదనపు బాధ్యతలు చేపట్టారు.

## కరీంనగర్ తిరుపతి రైలు పొడిగింపు ఎప్పుడు?



**చట్టం పెద్దపల్లి:** ప్రపంచంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన తిరుపతికి వెళ్లేందుకు వారానికి రెండు రోజులు కరీంనగర్ నుంచి నడుపుతున్న కరీంనగర్ తిరుపతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును వారానికి ఐదు రోజులు నడపాలని ప్రయాణికులు కోరుతున్నా కూడా రైల్వే శాఖ పట్టించుకోవడం లేదు. దశాబ్దకాలంగా ఈ రైలు వారానికి రెండు రోజులు మాత్రమే నడుస్తున్నది. ఈ రైలును జగిత్యాల వరకు పొడిగించాలని, వారానికి ఐదు రోజులు నడపాలని ప్రయాణికులు మొత్తుకుంటున్నా రైల్వే అధికారులు పట్టించుకోవడం లేదు. పెద్దపల్లి నుంచి ఇందురు వరకు నిర్మించిన నూతన రైల్వే మార్గం పూర్తయిన తర్వాత మొదట కరీంనగర్ నుంచి సిర్పూర్ కాగజ్‌నగర్ వరకు ప్రతి రోజు పుష్‌పుల్ రైలును ఆరంభించారు. రైల్వే లైన్ పను లు పూర్తయిన కొద్ది ఆ రైలును ఇందూరు వరకు పొడిగించారు. జగిత్యాల, సిరిసిల్ల, వేములవాడ, పెద్దపల్లి, రామగుండం, మంథని, కరీంనగర్ ప్రజలు తిరుపతికి వెళ్లాలంటే కాజీపేట, వరంగల్‌కు వెళ్లి పోవాల్సి వచ్చేది. ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను గమనిం చిన 2009లో కరీంనగర్ ఎంపీగా ఎన్నికైన పొన్నం ప్రభాకర్ గౌడ్ కరీంనగర్ స్టేషన్ నుంచి తిరుపతికి సూపర్ ఫాస్ట్ రైలును నడపాలని అప్పటి కేంద్ర రైల్వే శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. దీంతో 2011 నుంచి వారానికి ఒక రోజు కరీంనగర్ నుంచి వయా పెద్దపల్లి, వరంగల్ మీదుగా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును నడపడం ఆరంభించారు. ఈ రైలుకు డిమాండ్ పెరగడంతో పొన్నం ప్రభాకర్ అప్పటి యూపీఏ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకవచ్చి 2013 నుంచి వారానికి రెండుసార్లు గురు, ఆదివారాల్లో నడపడం ఆరంభించారు. 2014లో కరీంనగర్ ఎంపీగా ఎన్నికైన బోయినపల్లి వినోద్ కుమార్ తిరుపతి రైలును వారానికి కనీసం ఐదు రోజులైనా నడపాలని అప్పటి ఎన్‌డీఏ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన మేరకు 2016లో రెండు, మూడు నెలల పాటు వారానికి తిరుపతికి ఐదు రోజులు రైలును నడిపిన అధికారులు ఆ తర్వాత నిలిపి వేశారు. ఇప్పటికీ వారానికి రెండు రోజులు మాత్రమే నడుపుతున్నారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్, పెద్దపల్లి మాజీ ఎంపీ వెంకటేశ్ నేత కరీంనగర్ తిరుపతి రైలును వారానికి ఐదు రోజులు నడపాలని కోరినప్పటికీ ఇప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. మరోవైపు నిజామాబాద్ ఎంపీ అరవింద్ కూడా కరీంనగర్ రైలును కనీసం జగిత్యాల వరకు పొడిగించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ఫలితం రాలేదు. గత ఏడాది జనవరి 2న ఎంపీ బండి సంజయ్ రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి తిరుపతి రైలు సర్వీస్ సేవలను పొడిగించాలని కోరినా కూడా పరిస్థితి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉంది. అలాగే 202122లో జరిగిన టైమ్ టేబుల్ కమిటీ సమావేశంలో ఈ రైలును బాసర వరకు పొడిగించి అక్కడి నుంచి ఆర్మూర్, మెట్‌పల్లి, కోరుట్ల, జగిత్యాల, కరీంనగర్ మీదుగా నడిపించాలని ప్రతిపాదించినప్పటికీ ఎటువంటి కదలిక లేదు. ఈ రైలు జనరల్ స్లీపర్, టు టైర్, త్రీ టైర్ ఏసీ బోగీల్లో ప్రయాణించేందుకు ముందస్తుగా రిజర్వేషన్ చేసుకోవాలంటే నెల రోజుల ముందు నుంచే చేసుకోవాల్సి వస్తున్నది. వెయిటింగ్ లిస్టులో వంద మంది వరకు ఉంటున్నారు. చివరకు తత్కాల్ టిక్కెట్లు బుక్ చేసుకున్న వారిని కూడా 30 వరకు వెయిటింగ్ లిస్టులో పెడుతు న్నారు. ముఖ్యంగా సెలవు దినాల్లో అధిక వెయిట్ లిస్టు ఉంటున్నది. వారంలో రెండు రోజులు నడుస్తున్న రైలు సీట్లన్నీ కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్‌లోనే పూర్తి స్థాయిలో నిండుతున్నాయి. తిరుపతికి మాత్రమే కాకుండా విజయవాడ, శ్రీకాళహస్తి వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లేందుకు ఎంతగానో ఈ రైలు ఉపయోగపడుతున్నది. తిరుపతికి వెళ్లేందుకు గతంలో రైల్వే సేవలు తక్కువగా ఉండడంతో అక్కడికి వెళ్లి మొక్కులు సమర్పించుకునే వాళ్ల సంఖ్య తక్కువగా ఉండేది. రామగుండం లైన్ నుంచి కేరళ ఎక్స్‌ప్రెస్, కాజీపేట, వరంగల్ మీదుగా కృష్ణా ఎక్స్‌ప్రెస్, పద్మావతి ఎక్స్‌ప్రెస్, కేరళ ఎక్స్‌ప్రెస్, ప్రత్యేక రైళ్లతో పాటు కరీంనగర్ నుంచి తిరుపతికి వారానికి రెండు రోజులు నడుస్తుండడంతో భక్తుల సంఖ్య పెరుగుతున్నది. ఏడాదికోసారి కుటుంబ సమేతంగా భక్తులు వెళుతుండగా, వ్యక్తిగతంగా నలుగురైదుగురు స్నేహితులు కలిసి నెల, రెండు నెలలు, మూడు మాసాలకోసారి తిరుపతికి వెళ్తున్నారు. ప్రయాణికుల అవసరాలు, డిమాండ్‌ను గుర్తించి ఇప్పటికైనా కేంద్ర రైల్వే శాఖ స్పందించి కరీంనగర్ నుంచి తిరుపతికి వెళ్లే రైలును జగిత్యాల వరకు పొడిగించి వారానికి ఐదు రోజులు నడపాలని, ఈ రైలుకు శ్రీరాజరాజేశ్వర రైలు గా నామకరణం చేయాలని పలువురు కోరుతున్నారు.

## ఆటలతో ఆనందం..



**చట్టం సిరిసిల్ల :** పుస్తకాలతో కుస్తీ పట్టిన పిల్లలు సెలవుల మూడ్‌లోకి వెళ్లారు. గురువారం నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పాఠశాలల్లో 20242025 సంవత్సరానికి సంబంధించిన ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. విద్యా సంవత్సరం ముగిసిపోవడంతో చిన్నారులు వేసవి సెలవుల్లో ఉల్లాసంగా గడిపేందుకు ప్లాన్‌లు చేసుకున్నారు. ఇప్పటికే ఇంటర్ ఫలితాలు వచ్చాయి. మరోవారం రోజుల్లో పదో తరగతి పరీక్ష ఫలితాలు కూడా రానున్నాయి. పిల్లల విద్యా ప్రణాళికలతో తల్లిదండ్రులు నిమగ్నమైతే, పిల్లలు మాత్రం ఆటల సందడిలో మునిగిపోనున్నారు. కొన్ని పాఠశాలల్లో ఉచిత సమ్మర్ క్యాంప్‌లు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సంవత్సరం పాటు పుస్తకాలతో కుస్తీ పట్టిన విద్యార్థులు ఎదురుచూస్తున్న సెలవుల గురువారం నుంచి మొదలు కానున్నాయి. జూన్ 12వరకు పిల్లలకు ఆటవిడుపుగా మారనుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 655 పాఠశాలలు ఉన్నాయి. ప్రభుత్వ, జడ్పీహెచ్‌ఎస్, కేజీబీవీ, టీఎస్‌ఎంఎస్, డీఎన్‌టీ, ఎంపీపీఎస్, ఎంపీయూపీఎస్, ఎంపీ హెచ్‌ఎస్, ఆర్బీఎస్, తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 74,626 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ 240, ఎల్‌కేజీలో 435 మంది, యూకేజీలో 670 మంది, 1వ తరగతిలో 7,066 మంది, 2వ తరగతిలో 6,844 మంది, మూడో తరగతిలో 6,490 మంది, 4వ తరగతిలో 7,569, 5వ తరగతిలో 7,333 మంది, 6వ తరగతిలో 7,913 మంది, 7వ తరగతిలో 7,718 మంది, 8 వతరగతిలో 7,842 మంది, 9వ తరగతిలో 7,548 మంది, 10వ తరగతిలో 6,908 మంది ఉన్నారు. మండలాల్లో చూస్తే బోయినపల్లిలో 2,708 మంది, చందుర్తి 3,048 మంది, ఇల్లంతకుంటలో 4,686 మంది, గంభీరావుపేట 5,701 మంది, కోనరావుపేట 4,533 మంది, ముస్తాబాద్‌లో 5,479 మంది, రుద్రంగిలో 2,622 మంది, సిరిసిల్లలో 16,457 మంది, తంగళ్లపల్లిలో 6,333 మంది, వీర్నపల్లిలో 1,455 మంది, వేములవాడ 12,750 మంది, వేములవాడరూరల్ 1,690 మంది, ఎల్లారెడ్డిపేట 7,169 మంది విద్యార్థులు ఉన్నారు. ఈనెల 24న ప్రారంభమయ్యే వేసవి సెలవుల తరువాత జూన్ 12న బడులు తిరిగి ప్రారంభం కానున్నాయి. దాదాపు నెల రోజుల పాటు వీరి అల్లరి తట్టుకోవడానికి తల్లిదండ్రులు ఆటవిడుపును అందిస్తున్నారు. తల్లిదండ్రులు రకరకాలైన ఆటవస్తువులను కొనుగోలు చేస్తున్నారు. వ్యాపారులు కూడా సీజన్ బట్టి కొత్తకొత్త రకాల ఆట వస్తువులను తీసుకొచ్చారు. ఈసారి పిల్లలు ఎలక్ట్రానిక్‌కు సంబంధించిన గేమ్‌లను కొనుగోలు చేస్తున్నారు. చిన్నపిల్లలకు ఆటలతో పాటు మేథస్సుకు పదును పెట్టే బిజినెస్ గేమ్స్, వీడియో గేమ్స్‌లపై ఆసక్తి చూపుతున్నారు. మరోవైపు స్విమ్మింగ్, స్కేటింగ్, టెన్నిస్, బ్యాడ్మింటన్, జిమ్నాస్టిక్స్, బాక్సింగ్, టేబుల్ టెన్నిస్, విభాగాల్లో శిక్షణ ఇవ్వడానికి శిబిరాలు కూడా వెలిశాయి. హ్యాండ్‌బాల్, చెస్ క్రీడలను కూడా విద్యార్థులు ఇష్టపడుతున్నారు. క్రికెట్ , షటిల్స్ బ్యాట్ల అమ్మకాలు కూడా జోరుగానే ఉన్నాయి. పిల్లలందరూ ఒకచోట చేరి క్యారంలాంటి ఆటలే కాకుండా పాతకాలపు పచ్చీస్, కైలాసం, ఆటలు ఆడుతున్నారు. వీటికనుగుణంగానే గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఆట సామగ్రి 30 శాతం పెరిగింది. క్యారంబోర్డులు రూ 250 నుంచి రూ 1800, షటిల్‌బ్యాట్లు రూ 100 నుంచి రూ 550, బిజినెస్ గేమ్‌లు రూ 100 నుంచి రూ 200, చెస్‌బోర్డు, కాయిన్‌లు రూ 50 నుంచి రూ 1500 వరకు, టెన్నికాయిట్ రూ 30 నుంచి రూ 80, టీవీ విడియోగేమ్స్ రూ 400 నుంచి రూ 600వరకు, ఇంగ్లీష్ లర్నింగ్ గేమ్స్ రూ 600, ప్లేస్టేషన్‌లు రూ.12 వేలు, తంబోలా రూ 100, ఎలక్ట్రికల్ ఇతర గేమ్‌లు కూడా రూ 1200 వరకు లభిస్తున్నాయి.

## కారు ను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు



**చట్టం శంకరపట్నం:** శంకరపట్నం మండల పరిధిలోని కొత్తగట్టు టోల్‌గేట్ సమీపంలో బుధవారం ఒక ప్రమాదం జరిగింది. వరంగల్ నుండి వస్తున్న ఒక బస్సు వేగంగా వెళ్తూ ఎదురుగా గోదావరిఖని నుండి వరంగల్‌లో జరిగే వివాహానికి వెళ్తున్న కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్నవారందరూ సురక్షితంగా బయటపడ్డారు. అయితే, ప్రమాదం జరిగిన వెంటనే కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగి పూర్తిగా కాలిపోయింది అని స్థానికులు తెలియజేశారు. ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## విద్యుత్ షాక్ తో పాడిగేదే మృతి



**చట్టం శివ్వంపేట :** పాడి పంటపై ఆధారపడి బ్రతుకుతున్న కుటుంబానికి విద్యుత్ షాక్ రూపంలో బ్రతుకుదెరువు కోల్పోయిన సంఘటన మండల కేంద్రమైన శివ్వంపేట లో బుధవారం చోటు చేసుకుంది. బాధిత కుటుంబసభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం శివ్వంపేట గ్రామానికి చెందిన ముద్దగల్ల లక్ష్మయ్య కుటుంబం వ్యవసాయ ఆదారిత పాడి పశువుల పెంపకంతో వాటి నుండి లభ్యమయ్యే పాలతో కుటుంబ అవసరాలు గడిచి పోతున్నాయి. ప్రతి రోజు మాదిరిగానే లక్ష్మయ్య తన పశువులను మేత కోసం బుధవారం ఎదుల్లాపూర్ శివారులోని ముత్తయ్య చెరువు కొమ్ము వద్ద గల పంట పొలాలలోకి తోలుకు పోగా, మేత మేచుకుంటూ వెళ్లిన బర్రె ప్రమాదవశత్తు దదువాయి మురళీ పొలంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ పార్మర్ కు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. చనిపోయిన పాడిగేదే సుమారు రూ.90 వేల విలువ ఉంటుందని, బర్రె మృతితో ముద్దగల్ల లక్ష్మయ్య కుటుంబం తీవ్రంగా నష్టపోయిందని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## విగ్రహాల ఊరేగింపులో తప్పక పాల్గొనాలి



**చట్టం శివ్వంపేట:** మండలంలోని గూడూరు గ్రామంలో కోటి రూపాయల తన స్వంత స్థలంలో శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీగురుపీఠంలో ప్రతిష్ఠించేందుకు గాను రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ లో వియత్నాం మార్బుల్స్ తో తయారు చేయించిన శ్రీ దత్తాత్రేయ స్వామి సహిత విగ్రహాల ఊరేగింపు నేడు గురువారం నిర్వహించడం జరుగుతుందని శ్రీగురుపీఠం ట్రస్టు సభ్యులు, మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్ గౌడ్ బుధవారం తెలిపారు.నేటి సాయంత్రం 5గం.ల నుండి శివ్వంపేట బస్టాండ్ నుండి ప్రారంభమయ్యే విగ్రహాల ఊరేగింపులో మహిళలు పురుషులందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి అధిక సంఖ్యలో స్వామివారి భక్తులు, గ్రామస్తులు పాల్గొనాలని సూచించారు. భక్తులందరూ శ్రీమహా దత్తాత్రేయ స్వామి పరంపర గురువులందరి విగ్రహాలకు భక్తిశ్రద్ధలతో స్వాగతం పలకాలని, గూడూరు,శివ్వం పేట గ్రామ ప్రజలందరూ రాజకీయాలకతీతంగా భగవంతుని ముందు అందరి సమానులనే ఉద్దేశంతో ఊరేగింపులో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈజన్మలో మనం చేసుకున్న పుణ్యఫలముగా భావించి స్వామివారికీ ఊరేగింపుగా గూడూరులో పవిత్రమైన సాయిబాబా దత్తాత్రేయ స్వామి ఆలయానికి తీసుకురావడం జరుగుతుందన్నారు. మహిళలు మంగళ హారతులు, నీళ్ల చాకలు పెడుతూ పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకువచ్చి వాటిని నూతన ఆలయం వద్ద పెట్టడం జరుగుతుందని, వాటిని ప్రతిష్ఠ సమయము తెలుపడం జరుగుతుందని అన్నారు.రెండు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విగ్రహాల ఊరేగింపును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## పహల్గామ్ ఉగ్రదాడి ఘటనకు నిరసనగా ర్యాలీ

- దాడులను ఖండించిన హిందూ సంఘాలు
- పాకిస్థాన్ కు వ్యతిరేకంగా నినాదాలు



**చట్టం, తూప్రాన్:** తూప్రాన్ లో పాకిస్తాన్ కు వ్యతిరేకంగా హిందూ ధార్మిక సంస్థలు ర్యాలీ నిర్వహించారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలు హిందూవులు స్వచ్ఛందంగా పాల్గొని జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రదాడి ఘటన కు నిరసన తెలిపారు. మంగళవారం జమ్మూ కాశ్మీర్లో హిందూ పౌరులపై జరిగిన క్రూరమైన సంఘటన నేపథ్యంలో బుధవారం సాయంత్రం తూప్రాన్ మహంకాళి దేవాలయం నుంచి చేతికి నల్ల రిబ్బన్ లు కట్టుకొని నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీలకు అతీతంగా హిందూ బంధువులందరూ ఏకమై నిరసన ప్రదర్శన లో భాగస్వాములయ్యారు. తూప్రాన్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జీ.శివానందం ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూమన్నగారి జానకిరామ్ గౌడ్, బండారు దుర్గారాజు యాదవ్, స్వర్గం వెంకట నారాయణ, తాటి విఠల్, కే.వేణుగోపాల్, భాస్కర్, రామునిగారి మహేష్ గౌడ్, అర్.అశోక్ కుమార్ గౌడ్, ఆదేపు మధుసూదన్, బొంది రమేష్ గౌడ్, దోమలపల్లి ఆంజనేయులు, మామిండ్ల శ్రీశైలం, నాగులపల్లి సిద్ధిరాములు యాదవ్, పోల శ్రీనివాస్ గుప్త, కోడిప్యాక సంతోష్ గుప్త, పసుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఫహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ బిజెపి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**చట్టం, శంకరపట్నం:** పహల్గాం ఉగ్రవాద దాడిని నిరసిస్తూ ఇట్టి ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వద్దకు జాతీయ జెండాల చేతబట్టి కొవ్వతుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ.. పహల్గాం దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని కేవలం మత ప్రాతిపదికన ఈ దాడులు జరగడం కలిచి వేచిందని, ఇట్టి దాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఇప్పటికైనా సెక్యులర్ వాదులు కళ్ళు తెరచి జాతీయవాదానికి హిందూ వాదానికి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దాసారం నరేందర్, దొంగల రాములు, కొయ్యడ అశోక్, రాసమల్ల శ్రీనివాస్, కనకం సాగర్, బిజిలి సారయ్య, నిమ్మశెట్టి సంపత్ రావు, చెర్ల శ్రీనివాస్, బొజ్జ సాయి ప్రకాష్, బోడ తిరుపతి రెడ్డి, గూళ్ల రాజు, బీసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొంగోని అభిలాష్ లతో పాటు బిజెపి నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది



**చట్టం మెదక్ :** విద్యాభివృద్ధికి రాష్ట్రం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం మాసాయిపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలను కలెక్టర్ సందర్శించి పాఠశాలలోని వంట గదులు, వాష్ రూం లలో పరిశుభ్రత ను పరిశీలించారు. స్టోర్ రూం ను , స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు.సరుకుల సరఫరాలో ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్, కిచెన్ షెడ్, పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం తరగతి గదులలో 9వ తరగతి విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ..హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థుల కు క్వాలిటీ విద్య అందేలా చూడడంతో విద్యకు ప్రాధాన్యతనిస్తేనే సమాజం బాగుపడుతుందనీ...ప్రతి కుటుంబం పరిశుభ్రత, విద్యార్థుల భద్రతపై దృష్టి సారించాలని తెలిపారు విద్యార్థులకు మెనూ ప్రకారం రుచి, శుచికరమైన భోజనం వడ్డించాలి. సూచించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ జ్ఞాన జ్యోతి జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ టీచర్ కూతురు ఖేడ్ కళాశాలలో టాపర్



**చట్టం, నారాయణఖేడ్ :** ఓ ప్రభుత్వ టీచర్ తన కూతురును ప్రభుత్వ కళాశాలలోనే చదివించి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభకనబరిచేలా చేశారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట మండలం మునిగేపల్లి గమ్యానాయక్ తండాకు చెందిన లక్ష్మణ్ రాథోడ్ అనంతసాగర్ లో ప్రభుత్వ టీచర్ ఆయన కుమార్తె అక్షయ రాథోడ్ నారాయణ ఖేడ్ జూనియర్ కళాశాలలో చదివి MPCలో 987 మార్కులు సాధించడం పట్ల ఆమె పట్టుదలతో చదివి మంచి విజయం సాధించిదని పలువురు అభినందించారు. ఆమె సంతోషం వ్యక్తం చేశారు. బీటెక్ చేసి సాఫ్ట్వేర్ ఇంజినీర్ అవుతానంటున్న అక్షయను స్థానికులు అభినందించారు.

## ఉగ్ర దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ర్యాలి



**చట్టం, తూప్రాన్:** జమ్మూ కాశ్మీర్ లో మంగళవారం రోజు పాకిస్తాన్ టెర్రరిస్టుల దాడుల్లో మరణించిన భారతీయుల ఆత్మకు శాంతి కలగాలని తూప్రాన్ లో హిందూ ధార్మిక సంస్థలు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. దాయాదుల దేశమైన పాకిస్తాన్ కు గట్టి బుద్ధి చెప్పడానికి మరోసారి సర్జికల్ స్ట్రైక్ చేసి తగిన గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూమన్నగారి జానకిరామ్ గౌడ్, బండారు దుర్గరాజు యాదవ్, అర్.మహేష్ గౌడ్, బొద్దు రమ్య శ్రీహరి, తాటి విఠల్, రామునిగారి అశోక్ కుమార్ గౌడ్, తాటి వెంకటేష్, స్వర్గం వెంకట నారాయణ, పోల శ్రీనివాస్ గుప్త, కోడిప్యాక సంతోష్ గుప్త, కె.వేణుగోపాల్, ఆదేపూ మధుసూదన్, బొంది రమేష్ గౌడ్, మామిండ్ల శ్రీశైలం, దోమలపల్లి ఆంజనేయులు, నాగులపల్లి సిద్ధిరాములు యాదవ్, వాగు గడ్డ నరసింహ రెడ్డి, గట్టు అమర్, పసుల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి తో సాధాబైనామ దరఖాస్తులకు మోక్షం



**చట్టం, మెదక్:** శంకరంపేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతు వేదికలో భూ భారతి ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుని మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ మన్నన్, సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు రైతులతో కలిసి కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ముందుగా...పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూ భారతి చట్టం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేసారు. కలెక్టర్ మాట్లాడుతూ ..మోకపై ఉన్న రైతులకు హక్కు ఉండాలన్నదే భూ భారతి చట్టం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు . ధరణి స్థానంలో రైతులకు మేలైన చట్టం తేవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. భూ భారతి చట్టం ద్వారా రైతులకు సంబంధించిన అన్ని భూ సమస్యలను పరిష్కరించడమే కాకుండా, వారి భూములకు భూధార్ కార్డును కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.ధరణి పోర్టల్ ద్వారా పరిష్కారం కానీ అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించనున్నదని తెలిపారు.భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు.వారసత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకనే నన్ను టార్గెట్ చేస్తున్నారు..

- ఈజీ మనికి అలవాటు పడి గుండాలతో వెంచర్లోకి ప్రవేశిస్తున్నారు..
- న్యాయబద్ధంగా తాను ఆరు ఎకరాల 9 గుంటల భూమిని రైతుల నుండి కొనుగోలు చేశాను
- నిజాయితీ గల తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తే అది వారి మీదే చిట్లుతోంది...
- కంసాన్పల్లి గ్రామ మాజీ సర్పంచ్, మాజీ వైస్ ఎంపీపీ బసిరెడ్డి నరేందర్ రెడ్డి స్పష్టం
- కంసాన్పల్లి వెంచర్ లో మీడియా మిత్రులతో మాట్లాడిన నరేందర్ రెడ్డి, ఇతర రైతులు
- 2012 భూమి కాస్తు పత్రంను చదివి వినిపించిన రైతు బాధావత్ రాజు



**చట్టం షాద్ నగర్ ప్రతినిధి:** రాజకీయంగా తన ఎదుగుదలను చూసి కొంతమంది ఓర్వలేక తనను రాజకీయంగా టార్గెట్ చేస్తున్నారని, న్యాయబద్ధంగా రియల్ వ్యాపారం చేస్తున్న తనను ఇబ్బంది పెట్టేందుకు కొంతమంది గుండాలతో వెంచర్లోకి ప్రవేశించి రాజకీయం చేస్తున్నారని కంసాన్పల్లి మాజీ సర్పంచ్, ఫరూక్నగర్ మండల మాజీ వైస్ ఎంపీపీ బసిరెడ్డి నరేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఈ మేరకు రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండలం కంసాన్పల్లి గ్రామ సమీపంలోని వెంచర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలువురు రైతులతో కలిసి మాట్లాడారు. ఇటీవల సర్వే నెంబరు 81 కొంతమంది దౌర్జన్యం చేస్తూ తన భూమి ఆక్రమణకు వచ్చారని వాపోయారు. కొంతమంది గ్రామస్తులతో కుమ్మక్కై తెలియని రైతులతో కలిసి తనపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మున్నా అనే వ్యక్తికి ఈ భూమికి ఎలాంటి సంబంధం లేదని, ఇక్కడికి వచ్చి దౌర్జన్యం చేస్తున్నారని వాపోయారు. ఎలాంటి వాస్తవాలు తెలుసుకోకుండా మిడిమిడి జ్ఞానంతో ఇక్కడికి కొంతమంది వచ్చి పలువురు మీడియా మిత్రులకు ఇంటర్వ్యూ ఇచ్చారని అన్నారు. ఐదు సంవత్సరాల క్రితం ఎవరికి తెలియకుండా కంసాన్పల్లి బస్టాండ్ వద్ద మున్నా అనే వ్యక్తి దాదాపు 400 గజాలు కబ్జా చేశారని ఆరోపించారు. దీనిని ప్రశ్నించిన గ్రామ యువకులను వేధింపులకు గురి చేశారని 20 మందికి పైగా కేసులు పెట్టించి వారిని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. మున్నా అనే వ్యక్తికి ఈ భూమి ఎవరు అమ్మారని ఈ వెంచర్ లోకి ప్రవేశిస్తున్నారని నిలదీశారు. అతని దగ్గర ఏమైనా ఎవిడెన్స్ ఉంటే న్యాయబద్ధంగా కొట్లాడాలని సూచించారు. భూమికి సంబంధం లేని వ్యక్తులు తనను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈజీ మనకి అలవాటు పడి కావాలని తనను టార్గెట్ చేస్తున్నారన్నారు. గ్రామంలో చేసిన అభివృద్ధి ఓరవలేక రాజకీయంగా తనను టార్గెట్ చేస్తున్నారని, తాను గ్రామంలో ఇదివరకు 76 లక్షల అభివృద్ధి పనులు చేపట్టానని ఇప్పటివరకు ఒక్క రూపాయి రాలేదని అన్నారు. రూపాయి రూపాయి కూడబెట్టి ప్లాట్లు కొన్న కష్టమర్లకు అండగా ఉండేందుకే తాను వారితో ఢీకొనడం జరుగుతుందన్నారు. ఈ వెంచర్లో సుమారు 200 ప్లాట్లు ఉన్నాయని, యాదగిరి అనే వ్యక్తికి కూడా ఇక్కడికి వచ్చి ఇంటర్వ్యూ ఇవ్వడం జరిగిందన్నారు. వాళ్ళ దాంట్లో వాళ్లకు పడలేకపోవడం వల్ల ఇలా చేస్తున్నాడని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని తొక్కేయాలని ఉద్దేశంతో ఇలా చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, డబ్బులకు ఆశపడి దిగజారి ఈ విధంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. కష్టపడి అంచెలంచలుగా ఎదిగానే తప్ప ఎవరిని తాను మోసం చేయలేదన్నారు. ఇక్కడ తాను ఒక్కడినే రియాక్టర్ కాదని, ఎంతోమంది 2012కు ముందు కూడా అనేక భూములు కొనుగోలు చేశారని, సినీ ప్రముఖులకు సంబంధించిన భూములు కూడా ఈ ప్రాంతంలో ఉన్నాయని గుర్తు చేశారు. తనను పోలీస్ శాఖ నుంచి సస్పెండ్ చేశారని కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తనను పోలీస్ శాఖ నుంచి సస్పెండ్ చేయలేదని, రాజీనామా చేసి వ్యాపారంలో నిలదొక్కుకోవడం జరిగిందన్నారు. తన ఎదుగుదలను ఓర్వలేకపోతున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఇతవు పలికారు. 15 సంవత్సరాల తర్వాత వచ్చి ఎన్ఆర్ఐ వాళ్ళ పొలం అంటే ఎలా అని ప్రశ్నించారు. అది నరేందర్ రెడ్డి పొలం కాదని, అవుసుల సురేష్ తనదంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. మరి తన పొలం ఎక్కడ ఉందో చూపించాలని, ఇవ్వడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. భూమి విక్రయించిన కొంతమంది రైతులు కూడా బసిరెడ్డి నరేందర్ రెడ్డికి మద్దతుగా మాట్లాడారు. 2012 భూమి కాస్తు పత్రంను చదివి రైతు బాధావత్ రాజు మిత్రుల సమక్షంలో వినిపించారు. తాను కొనుగోలు చేసిన భూమికి సరిహద్దులను సైతం రాజుతోపాటు మిగతా రైతులు కూడా స్పష్టంగా చెప్పడం గమనార్హం.



## కొవ్వొత్తులతో నివాళులు

**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం రోజు సాయంత్రం బిజెపి ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు మందుల బాలు ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో పహల్గాం ఉగ్ర దాడి పై నిరసన తెలిపి మృతులకు కొవ్వొత్తులతో నివాళులు అర్పించిన ఆర్మూర్ బిజెపి పట్టణ శాఖ. జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, పోల్కం వేణులు మాట్లాడుతూ, నిన్నటి రోజున పహల్గాం ఉగ్ర దాడి ఈ దేశంలోనే చాలా పెద్ద క్రూరమైన దుశ్చర్యగా పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో పర్యటకులను వారి మతం ఆధారంగా కేవలం హిందూ పురుషులని టార్గెట్ చేసుకొని వారి బట్టలు విప్పి నిర్ధారణ చేసుకొని హిందువులని కాల్చడం జరిగిందన్నారు. దాడి కేవలం హిందువులపై జరిగిన ఉగ్రదాడిగా దూశ్చర్యగా అభివర్ణించవచ్చును అన్నారు. ఇంతకుముందు ఉగ్రదాడులకు మతంతో సంబంధం లేదని మాట్లాడిన వారికి ఇది చెంపపెట్టు లాంటిదన్నారు. కేవలం హిందూ ప్రతిపాదికన ఈ దాడి జరిగిందని నిర్ధారణ అయిందని విమర్శించారు. ఇప్పటివరకు 29 మంది హిందువులు మృత్యువాత పడ్డారు. ఇంతమంది చనిపోతే కూడా ఇప్పటివరకు సెక్యులర్ పార్టీ అని చెప్పుకునే కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం, బీఎస్పీ ఇంకా ఎన్నో రంగురంగుల జెండాలు కేవలం రాజకీయం కోసమే వచ్చినటువంటి స్వార్థపూరిత రాజకీయాలకు సిద్ధాంతాలకు అందిపుచ్చుకొని వచ్చినటువంటి పార్టీలన్నిటిని ఈరోజు మనం గమనించవచ్చునన్నారు. హిందువులకు వ్యతిరేకంగా పార్టీలన్నీ ఉన్నాయని స్పష్టమైంది ఏ పార్టీ కూడా ఇంతవరకు ఖండించలేదు, నిరసన తెలుపలేదు వారి తరఫున మాట్లాడిన పాపాన పోలేదు హిందువులు అంటేనే వీరికి పడదని హిందువుల కోసం పోరాడే పార్టీ హిందువుల కోసం పాటుపడే పార్టీ కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమే ఈరోజుతో స్పష్టమైందన్నారు. సెక్యులర్ పార్టీలుగా చెప్పుకునే పార్టీలు మృతులకు నివాళులు కూడా అర్పించలేదు. ఎక్కడ నివాళులు అర్పిస్తే మైనార్టీ వర్గాలు మతోన్మాదులు ఎక్కడ దూరం అవుతారో అని మాట్లాడడానికి కూడా భయపడుతున్నారన్నారు. ఇప్పటికైనా సెక్యులర్ ముసుగులో ఉన్న రాజకీయ నాయకులను అనుసరిస్తున్న హిందువులారా ఇప్పటికైనా మేల్కొనండి లేకపోతే మన హిందువులకు భవిష్యత్తు లేదు అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్, సీనియర్ నాయకులు బోట్ల విజయ్, జాగీర్దార్ శీను, పోల్కం వేణు, విజయ్ ఆనంద్, ఆర్య రాజేశ్వర్, తూర్పు రాజు, పులి యుగంధర్, కృష్ణ గౌడ్, కుక్కునూరు లింగన్న, చిట్టి బాజన్న, కలిగోట ప్రశాంత్, బాసెట్టి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పరిహారం అందేదెన్నడో..?

- ప్రతీ యేడు ప్రకృతి వైపరీత్యాలతో దెబ్బతింటున్న పంటలు
- అటకెక్కిన పంట బీమా పథకాలు
- నష్టపరిహారం కోసం అన్నదాతల ఎదురుచూపులు




**చట్టం, జగిత్యాల:** ప్రతీ సంవత్సరం ప్రకృతి వైపరీత్యాలతో వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతింటున్నా ప్రభుత్వం పరిహారం చెల్లించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల జిల్లాలో జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి డివిజన్లలో అకాల వర్షం, వడగళ్లు కురవడంతో పలు పంటలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా మామిడి, వరి, మొక్కజొన్న, నువ్వు పంటలకు అపార నష్టం వాటిల్లింది. వేసవిలో కురిసిన అకాల వర్షాలు, వడగళ్లు, ఈదురు గాలులు అన్నదాతలను అతలాకుతలం చేశాయి. ఈదురు గాలుల ధాటికి మామిడి కాయలు నేలరాలగా వడ్లు తడిచి ముద్దయ్యాయి. ఎకరానికి రూ .40వేల నుంచి 50 వేల రూపాయలు పెట్టుబడి పెట్టామని, కోత సమయానికి గాలి, అకాల వర్షం వచ్చి నష్టం కలిగించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఫరెండు నెలల్లో నష్టం ఇలా..**

జిల్లాలో గత నెల 21వ తేదీ నుంచి 25వ తేదీ మధ్య పలు మార్లు కురిసిన అకాల వర్షం, ఈదురుగాలులతో పలు పంటలు దెబ్బతిన్నాయి. జిల్లా వ్యాప్తంగా పది మండలాల్లో 1,036.31 ఎకరాలలో వరి, మొక్కజొన్న, ఇతర పంటలను 1,843 మంది రైతులు నష్టపోయినట్లు అధికారులు గుర్తించారు. బీర్పూర్, బుగ్గారం, ధర్మపురి, ఎండపల్లి, గొల్లపల్లి, జగిత్యాల రూరల్, మేడిపల్లి, పెగడపల్లి, సారంగాపూర్, వెల్గటూరు మండలాల్లో వరి 592.6 ఎకరాలు, మొక్కజొన్న 444.12 ఎకరాల్లో దెబ్బతిన్నాయి. ధర్మపురి మండలంలో 580.5 ఎకరాల్లో వరి, గొల్లపల్లి మండలంలో 153.36 ఎకరాల్లో మొక్కజొన్న, జగిత్యాల రూరల్ లో 184.33 ఎకరాల్లో మొక్కజొన్న పంట నష్టానికి గురైనట్లు అధికారుల పరిశీలనలో తేలింది. ఈనెల 18న కురిసిన అకాల వర్షంతో మెట్పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కథలాపూర్, కోరుట్ల రూరల్, భీమారం మండలాల్లో 12,050 మంది రైతులకు చెందిన 11,491 ఎకరాల్లో పంటలు నష్టపోయినట్లు అధికారులు గుర్తించారు. ఇందులో 7,006 రైతులకు చెందిన వరి 5,565 ఎకరాల్లో, 2,069 రైతులకు చెందిన నువ్వు 1,751 ఎకరాల్లో, 1,714 మంది రైతులకు చెందిన బాజ్ర 1,512 ఎకరాల్లో, 255 మంది రైతులకు చెందిన మొక్కజొన్న 305 ఎకరాల్లో, 1,006 మంది రైతులకు చెందిన మామిడి 2,358 ఎకరాల్లో నష్టపోయినట్లు అధికారులు తేల్చారు.

**ఫజిల్లాలో మూడేళ్లలో పంట నష్టం..**

జిల్లాలో 2021 వానాకాలం సీజన్ లో అధిక వర్షాలతో 30 వేల ఎకరాల్లో, యాసంగి సీజన్ లో వడగళ్లతో 12 వేల ఎకరాల్లో రైతులు పంట నష్టపోయారు. 2022 వానాకాలం సీజన్ లో 12,588 మంది రైతులకు 22,993 ఎకరాల్లో ఆరుతడి, 4,130 మంది ఎకరాల్లో వరి దెబ్బతిన్నాయి. 2023 మార్చి, ఏప్రిల్ మాసాల్లో దెబ్బతిన్న పంటలకు ఎకరాలకు రూ.10 వేల చొప్పున పరిహారం ఇస్తామని అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. మార్చిలో 6,199 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో 532 ఎకరాలకు మాత్రమే పరిహారం అందించారు. ఏప్రిల్ మాసంలో 52 వేల ఎకరాల్లో మామిడి, వరి, నువ్వు, మొక్కజొన్న, జొన్న తదితర పంటలకు నష్టం జరిగినప్పటికీ పరిహారం అందించలేదు. 2023 వానాకాలం సీజన్ లో భారీ వర్షాల వల్ల 14,065 మంది రైతులకు చెందిన 15,487 ఎకరాల్లో వివిధ పంటలు, 2024 వానాకాలం సీజన్ లో జిల్లాలో భారీ వర్షాలతో 9 వేల ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు.

**పత్తాలేని బీమా పథకాలు..**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో పలు బీమా పథకాలు అమలు చేసేవి. ఇందులో పంట బీమా పథకం (ఫసల్ బీమా యోజన), వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాలు ఉన్నాయి. ఈ పథకాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొంత ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తుండగా, మరికొంత రైతులు చెల్లించాల్సి ఉండేది. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం నుంచి రాష్ట్రం వాటా చెల్లించకపోవడంతో ఫసల్ బీమా యోజన పథకం అమలు కావడం లేదని సంబంధిత వర్గాలు అంటున్నాయి. అధిక ఉష్ణోగ్రతలు, వడగళ్లు, ఈదురు గాలుల వంటి వాతావరణ మార్పులతో మామిడి, మిరప, పత్తి పంటలు నష్టపోతే ఆయా పంటలకు పరిహారం అందించేలా ప్రభుత్వం వాతావరణ బీమా పథకం ప్రవేశ పెట్టింది.

## అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు



**చట్టం, లింగంపేట్ :** అర్హత కలిగిన కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం లింగం పేట్ మండల కేంద్రం లోని బిసి కాలనీ మత్తడి కిందిపల్లి కి చెందిన ఇబ్రహీం మమత రేకులషెడ్ ను బుధవారం కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం వారి వద్దకు వెళ్లి పూర్తి వివరాలను కుటుంబ సభ్యుల వివరాలను స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. తాను కూలీ పని చేస్తూ ఇద్దరు పిల్లలను పోషించుకుంటున్నాను అని, తన భర్త మరణించాడని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలనీ కలెక్టర్ ను కోరారు. ప్రస్తుతం ఉన్న రేకుల షెడ్ ను తొలగించి, అదే స్థలంలో ఇల్లు కట్టుకుంటానని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే రూ.5 లక్షల రూపాయలతో పాటు ఇతర మార్గాల ద్వారా ఇల్లు నిర్మించుకుంటానని ఆమె తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా వస్తాయన్నారు లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అవకతవకలు జరగవన్నారు. అర్హులైనటువంటి ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయన్నారు కట్టుకోవడానికి సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నరేష్ ఎంపీ ఓ మలహరి గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, సిబ్బంది తదితరులు ఉన్నారు

## వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేయాలి



**చట్టం, లింగంపేట్ :** ఈ నెల ఏప్రిల్ 27న వరంగల్ లో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ కార్యకర్తలకు సూచించారు. బుధవారం జివిఆర్ గార్డెన్లో మండల స్థాయి కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 27న వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తి లో బిఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకోనున్న శుభ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న రజతోత్సవ సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సభకు గ్రామ గ్రామాన నుండి టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానంలో ఎండగట్టాలని ఆయన అన్నారు. రానున్న స్థానిక సంస్థ గత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తమ సత్తా చాటుకుంటుందని కార్యకర్తలు ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. లింగంపేట మడలం నుండి 500 మంది కార్యకర్తలు రావాలన్నారు నియోజకవర్గం నుండి 5 వేల మంది కార్యకర్తలు సభకు వస్తున్నారన్నారు. వరంగల్ మహాసభకు లక్షల మంది తరలి రావాలని ఎల్లారెడ్డి నియోజకవర్గంలోనీ ఆయా గ్రామాల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలను తరలిస్తున్నామన్నారు. బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దివిటి రమేష్ పార్టీ సీనియర్ కార్యకర్తలు శెట్పల్లి సంగారెడ్డి సింగిల్ విండో చైర్మన్ సుకన్య అశోక్ రెడ్డి,ఎల్లారెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఏగుల నర్సింలు,వెల్లుట్ల సింగల్ విండో చైర్మన్ సాయిలు, మజీ ఎంపీపీ ముదాం సాయిలు,విష్ణువర్ధన్ రెడ్డి, ఘన్ను నాయక్, ఆయా గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తభితా ఆశ్రమంలో జక్కన దంపతుల సేవా కార్యక్రమం



**చట్టం, రామగుండం:** స్థానిక తభితా ఆశ్రమంలో జక్కన బాలు - రాజ్యలక్ష్మి దంపతులు తమ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆదర్శప్రాయంగా సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమంలోని చిన్నారులకు అన్నదానం చేసి ఆశ్రమానికి 50 కేజీల బియ్యాన్ని అందజేసి,తమ ప్రత్యేక దినాన్ని మంచి సేవా కార్యక్రమంతో మలచుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి బీజేపీ రామగుండం ఇంచార్జ్ శ్రీమతి కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారులతో కలిసి భోజనం చేసి ఆ రోజంతా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ...ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకం అన్నారు. జక్కన దంపతులు తమ వ్యక్తిగత ఆనందాన్ని సమాజ సేవతో మిళితం చేయడం అభినందనీయం అన్నారు. ప్రతి సంవత్సరం వారి వివాహ వార్షికోత్సవాన్ని కొంత ప్రత్యేకంగా జరుపుకుంటూ స్థానిక తబితా ఆశ్రమ చిన్నారులకు అన్నదానం చేయాలని నిర్ణయించుకున్నందుకు బాలు దంపతులకి అభినందనలు తెలిపారు.ఈ చిన్నారులకు ఒక తల్లిదండ్రుల్లాంటి ఆశ్రయం కల్పిస్తున్న తభితా ఆశ్రమ నిర్వాహకులు వీరేందర్ నాయక్ కి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌస్ ,ఉమర్,కర్నాకర్,సల్మాన్,నాగరాజు,సురేష్,ప్రశాంత్,సంతోష్ మరియు ఆశ్రమ నిర్వాహకులు మరియు జక్కన దంపతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**చట్టం /పరకాల :** పరకాల నియోజకవర్గ పరిధిలోని పలు వివాహాది శుభకార్యాలకు బుధవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# భూ భారతి చట్టం పై ప్రజలకు అవగాహన సదస్సులు

▶ **జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



**చట్టం, మోస్రా :** నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని మోస్రా చందూర్ మండల కేంద్రంలోని భూ భారతి చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా మోస్రా మండల కేంద్రంలోని, జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకు రావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి, గడచిన 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ 12.10.2020 నుండి 10.11.2020 మధ్య కాలంలో క్రమబద్దీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ 2500రూపాయలు వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే అవరాహన సదస్సు ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్త ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఉంటే సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, కానీ ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో మాట్లాడుతూ.. భూ భారతి చట్టం గురించి వివరించారు. గత ధరణీ లో 33 మాడ్యూల్స్ ఉండేదని, ఈ భూ భారతి చట్టంలో కేవలం 6 మాడ్యూల్స్ తో భూముల యాజమానుల సమస్యలు తీర్చడానికి వీలు కలుగుతుందని తెలిపారు. భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. వారసత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చని తెలిపారు. గతంలో ధరణీ లో అప్పీలు ప్రొవిజన్ లేదని, తెలిపారు. భూభారతి చట్టంలో తహసీల్దార్ నిర్ణయించిన వాటిపై అభ్యంతరం ఉంటే ఆర్టీఓ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోస్రా తహసిల్దార్ మారుతి, ఎంపీడీవో కే శ్రీనివాస్, ఏఎంసి వైస్ చైర్మన్ కొత్తిమీరకర్ లక్ష్మణ్, మోస్రా సహకార సొసైటీ చైర్మన్ గుత్ప జగన్ మోహన్ రెడ్డి, చింతకుంట మాజీ సర్పంచ్ కె విమల లింగయ్య, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు షేక్ ఇంతియాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిల్లా రాజశేఖర్ రెడ్డి, సైనాపురం నర్సారెడ్డి, పెద్దం గారి సతీష్ రెడ్డి, వివిధ గ్రామ సర్పంచులు ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## అమరులైన వీర జవాన్లకు సంతాపం ..




**(చట్టం కామారెడ్డి ప్రతినిధి):** జమ్మూ కాశ్మీర్ లో ఇటీవల జరిగిన ఉగ్రదాడిలో మరణించిన భారత జవాన్లకు పౌరులకు నివాళులర్పిస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కామారెడ్డి పట్టణంలోని ఇందిరా చౌక్ వద్ద పట్టణంలో యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడుగుల శీను ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిర్వహించారు. ఉగ్రదాడిని ఖండిస్తూ, ప్రతిస్పందనగా ప్రదర్శన ఈ తీవ్రంగా దానికి భారత్ మరోసారి సర్జికల్ స్ట్రైక్ నిర్వహించి పాకిస్తాన్ కు తగిన గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జావేద్, అఖిల్, రవి, సిద్ధిక్, సంతోష్, ఖదీర్, తదితరులు పాల్గొన్నారు. కొవ్వొత్తుల వెలుగులో దేశభక్తిని ప్రదర్శిస్తూ హిందుస్థాన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు"వీర జవాన్లు, పౌరులు అమరరాహే" వంటి నినాదాలతో ప్రాంగణం మార్మోగింది. ఉగ్రవాదాన్ని నిర్మూలించాలనే సంకల్పంతో ఈ ప్రదర్శన చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు..

## లింగంపేట్ లో మహిళ దారుణ హత్య



**చట్టం, లింగంపేట్ :** లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన అమ్ముల లక్ష్మి ( 45) అనే మహిళను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసినట్లు ఎస్సై వెంకట్ రావు తెలిపారు. లక్ష్మీ భర్త ప్రభాకర్ పెద్ద కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందడంతో ఆమె కూలి పని చేసుకుని జీవితం గడుపుతుందని తెలిపారు. గత ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి గొంతు నులిమి లక్ష్మిని హత్య చేసినట్లు తెలిపారు. హత్య చేసిన నిందితులు ఇంటి బయట తాళం వేసి వెళ్లిపోయినట్లు తెలిపారు. బుధవారం ఇంట్లో నుండి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఇంటి తాళం పగలగొట్టి లోనికి వెళ్లి చూడగా కుళ్లిపోయిన స్థితిలో మృత దేహం ఉన్నట్లుగా గుర్తించామన్నారు. వివరాల సేకరణ కొరకు క్లూస్ టీం డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించినట్టు తెలిపారు. మృతురాలి ఇంట్లోని వస్తువులు చిందరవందలుగా పడి ఉండడంతో దుండగులు విలువైన వస్తువుల కోసం వెతికినట్లు గుర్తించామన్నారు. దుండగులు లక్ష్మీ మెడకు ఉరిబిగించినట్లు గుర్తించామన్నారు. మృతురాలి కుమార్తె శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపడుతున్నట్లు ఎస్ వెంకటరావు తెలిపారు. సంఘటన స్థలాన్ని ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్ సందర్శించి నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

## పేహలగాం దాడి ని నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల్ కేంద్రంలోని కాశ్మీర్ లో జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా బుధవారం రోజున బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మోస్రా మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి సాయిలు, ఉపసర్పంచ్ సుదర్శన్ గౌడ్, భూపాల్ రెడ్డి, హన్మాండ్లు, లింగం, గంధపు వినోద్, యోగి శ్రీను, సురే గణేష్, గంగారెడ్డి, అభిలాష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మధు, ప్రసాద్, బింగి అరుణ్, దశరథ్, సంపత్, సాయి, వినయ్, నితిన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## మానసిక స్థితి సరిగ్గా లేక మహిళ ఆత్మహత్య



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట్ మండలంలోని ఎక్కపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన ల్యగల శోభా మానసిక స్థితి సరిగ్గా లేక ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై వెంకట్రావు తెలిపారు ఎస్సై తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి ఎక్కపల్లి గ్రామానికి చెందిన ల్యగల శోభ గత ఐదారు సంవత్సరాలుగా మానసిక స్థితి సరిగ్గా లేక ప్రవర్తనలు మార్పు వచ్చింది అప్పుడప్పుడు ఇష్టం వచ్చినట్లు బూతు తిట్టేదని మరల కొద్దిసేపటి తర్వాత ఎప్పటిలాగానే ప్రవర్తించేదని తెలిపారు, అయితే ఇదే క్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి ఆరు బయట భర్తతో పరువయ్యతో కలిసి నిద్రించింది, బుధవారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో ఇంటి సమీపంలోని ఒక గుంజకు తన చీరతో ఉరి వేసుకుని ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది గుర్తురాలి భర్త ల్యగల పరువయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## జిల్లా స్థాయిలో ఎఫ్ఎల్ఎన్ చాంపియన్షిప్ స్కూల్ అవార్డుకు ఎంపికైన గోలివాడ ప్రాథమిక ఉన్నత పాఠశాల



**చట్టం, రామగుండం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివడా గ్రామనికి చెందిన మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల గోలివాడ పెద్దపెల్లి జిల్లా స్థాయిలో ఎఫ్. ఎల్.ఎన్ చాంపియన్షిప్ స్కూల్ అవార్డుకు ఎంపిక కావడం జరిగింది .ఈ అవార్డు పెద్దపెల్లి జిల్లా విద్యాశాఖ అధికారిని డి. మాధవి చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు జొన్నల రవీందర్ కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపద్యాయులు మాట్లాడుతు.. ఎఫ్ ఎల్. ఎన్ అనగా జిల్లా స్థాయిలోని పాఠశాలల్లో విద్యార్థులు తెలుగు,ఆంగ్లము ధారాళంగా చదవడం, గణిత చతుర్విధ ప్రక్రియలు ప్రతి విద్యార్థి సులభంగా చేయడం లాంటి ప్రక్రియలను జిల్లాస్థాయిలో టెస్ట్ లు నిర్వహించి, విద్యార్థుల సామర్థ్యాలను జిల్లా స్థాయిలోని ఆర్పీలు పరీక్షించి జిల్లాస్థాయిలో ఎంపిక చేయడం జరిగింది. ఈ ఎఫ్ ఎల్ ఎన్ చాంపియన్షిప్ అవార్డుకు ఎంపిక అయినందుకు మండల విద్యాధికారి కె. ఏకాంబరం, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు జనగామ శారద, ఏ.జయప్రద,కే. కవితా దేవి హర్షం వ్యక్తం చేశారనిపాఠశాల ప్రధానోపద్యాయులు తెలిపారు.

## మహిళతో వివాహేతర సంబంధం



**చట్టం ప్రతినిధి, కామారెడ్డి :** వివాహేతర సంబంధాలు హత్యలకు దారి తీస్తున్నాయి. రాష్ట్రంలో నిత్యం ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. తాజాగా ఇదే నేపథ్యంలో కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం విసర్నపల్లి మాజీ సర్పంచ్ భర్త లింబాద్రిని హత్య కేసు విషయంలో స్వయంగా జిల్లా ఎస్పీ అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు తెలిసింది. గత కొన్ని రోజులుగా గ్రామంలో ఒక వ్యక్తి అదృశ్యం కావడంతో ఆ విషయంపై కింది స్థాయి అధికారులు విచారణ చేయడంలో విఫలమయ్యారు. దీంతో స్వయంగా జిల్లా ఎస్పీ జోక్యం చేసుకొని కేసును బయటకు తీశారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు స్థానికుల కథనం ప్రకారం ఈ విధంగా ఉన్నాయి .గ్రామానికి చెందిన ఒక వ్యక్తి భార్యతో అక్రమ సంబంధం నేర్పిన సదరు నాయకుడు ఆ వ్యక్తిని సమీప అటవి ప్రాంతంలో పథకం ప్రకారం హత్య చేసి స్వయంగా భార్యని విదేశాలకు వెళ్ళాడని గ్రామస్తులను నమ్మించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ వారి బంధువు ఒకరు ఎస్సై కు ఎన్నోసార్లు మొరపెట్టుకున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించారు .దీంతో విసుగు చెందిన కుటుంబ సభ్యులు స్వయంగా భార్యపైన మాజీ సర్పంచ్ భర్త పైన తమ అనుమానం ఉందని జిల్లా ఎస్పీని కలిసి మొరపెట్టుకోగా రంగంలో దిగగా ఎస్పీ వెంటనే కేసును చేదించినట్టుగా విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది మృతి చెందిన వ్యక్తి ఆస్తిపంజరాన్ని కూడా పోలీసులు గుర్తించినట్టుగా తెలుస్తుంది .ఏది ఏమైనా అధికార పార్టీ నాయకుడు ఒక అమాయక వ్యక్తిని హత్య చేయడం పట్ల గ్రామస్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్టీసీ కార్మికులారా.. రజతోత్సవ సభకు కదలండి!



**హైదరాబాద్ సిటీబ్యూరో:** దగా పడ్డ తెలంగాణను ఉమ్మడి పాలకుల కబంధహస్తాల నుంచి విడిపించి.. తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది బీఆర్ఎస్సేనని టీఎంయూ వైస్ చైర్మన్, ఆర్టీసీ జేఏసీ నాయకుడు థామస్‌రెడ్డి తెలిపారు. వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను పురస్కరించుకుని 'నమస్తే తెలంగాణ'తో ఆయన పలు విషయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా థామస్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాకారం కలగా ఉన్ననాడు రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా కేసీఆర్ టీఆర్ఎస్‌ను స్థాపించారని తెలిపారు. స్వరాష్ట్రం కోసం బీఆర్ఎస్ ఎన్నో వీరోచిత పోరాటాలు చేసిందని, దానికి ప్రజలే సాక్ష్యమని స్పష్టంచేశారు. కేసీఆర్ పార్టీ పెట్టకపోతే తెలంగాణ వచ్చేదే కాదని కుండబద్దలు కొట్టారు. పార్టీ ఆవిర్భావం సమయంలో ఎన్నో అవమానాలు, బెదిరింపులు, కేసులను ఎదుర్కొని, వెనకడుగు వేయకుండా తెలంగాణ కోసం కేసీఆర్ నిలబడ్డారని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ సకల జనులను ఒక్క తాటిపైకి తీసుకొచ్చి ఉద్యమాన్ని నడిపించారని వివరించారు. తెలంగాణ కల సాకారమయ్యాక రెండు పర్యాయాలు సీఎంగా ఉన్న కేసీఆర్.. నీళ్లు, నిధులు, నియామకాలు సహా అన్నింటా రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపారని తెలిపారు. ఆర్టీసీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఉద్యోగులకు 44 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. ఉమ్మడి పాలనలో కష్టాల్లో ఉన్న ఆర్టీసీని ఆధునీకరించి, ఆదుకున్నారని వివరించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియకు బాటలు వేసింది కూడా కేసీఆరేనని గుర్తుచేశారు. కాంగ్రెస్ సర్కారు ఆర్టీసీ కార్మికులకు జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉందని ఆరోపించారు. బూటకపు మాటలతో కాంగ్రెస్ పబ్బం గడుపుతున్నదని విమర్శించారు. మళ్లీ కేసీఆర్ పాలన వస్తేనే ఆర్టీసీ బాగుపడుతుందని తెలిపారు.

**రజతోత్సవ సభకు కదులుదాం**

తెలంగాణ అభివృద్ధిని ఆకాంక్షించే ఆర్టీసీ కార్మికులందరూ వరంగల్‌లో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. రాజకీయాలు, సిద్ధాంతాలను పక్కనపెట్టాలని, 60 ఏండ్ల తెలంగాణ కలను సాకారం చేసి న బీఆర్ఎస్ వ్యవస్థాపక దినోత్సవానికి వెళ్లడం గౌరవంగా భావించాలని థామస్‌రెడ్డి తెలిపారు.

## కశ్మీర్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకురండి.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కేటీఆర్ విజ్ఞప్తి



**చట్టం:** జమ్ముకశ్మీర్‌లోని పెహల్‌గామ్‌లో ఉగ్రవాదులు సృష్టించిన నరమేధం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ క్రమంలో జమ్ముకశ్మీర్ పర్యటనకు వెళ్లి తెలంగాణకు చెందిన 80 మంది పర్యాటకులు నిన్నటి నుంచి శ్రీనగర్‌లో చిక్కుకుపోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకుని, వారిని సురక్షితంగా స్వగ్రామాలకు చేర్చేందుకు ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో తెలంగాణ పర్యాటకులకు అవసరమైన సంరక్షణ, సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేటీఆర్ కోరారు. వారిని సురక్షితంగా ఇండ్లకు చేర్చాలని విజ్ఞప్తి చేశారు. కాగా, జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం (Pahalgam) లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి (Terror Attack) పై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ (Rajnath Singh) తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. భారత్‌పై కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్నారు. దాడికి భారత్ గట్టి బదులిస్తుందని హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఆ ఉగ్రదాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని, ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. తమ కుటుంబసభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. దాడికి పాల్పడిన వాళ్లను, కుట్ర పన్నిన వాళ్లను బయటకు లాగి తగిన బుద్ధి చెబుతామన్నారు.

**ఉగ్రవాదానికి భారత్ తలొగ్గదు : అమిత్ షా**

ఉగ్రవాదానికి భారత్ ఎన్నటికీ తలొగ్గదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా (Amit Shah) స్పష్టం చేశారు. 'భారమైన హృదయంతో పెహల్‌గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారికి అంతిమ నివాళులర్పిస్తున్నాను. భారత్ ఉగ్రవాదానికి తలొగ్గదు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని వదిలిపెట్టబోం' అని షా తీవ్రంగా హెచ్చరించారు. ఈ మేరకు మృతులకు నివాళులర్పిస్తున్న ఫొటోలను ఎక్స్‌లో పోస్టు చేశారు.

## పుస్తకాన్ని నమ్మితే ఉజ్వల భవిష్యత్తు




**చట్టం, కరీంనగర్:** పుస్తకాన్ని నమ్ముతూ ప్రణాళికలతో కష్టపడి చదివినవారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రవికుమార్ అన్నారు. బుధవారం ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా జిల్లా గ్రంథాలయంలో లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ సౌజన్యంతో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎంత సేపు చదివామనేది ముఖ్యం కాదని ఎంత జ్ఞానం సంపాదించామనేదే ముఖ్యమని అన్నారు. ఎంచుకున్న లక్ష్యాలను చేరే వరకు విశ్రమించవద్దని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి, అనుముల దయాకర్, మహేందర్, లైబ్రేరియన్ సరిత పాల్గొన్నారు. ఫ ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు ఇంగ్లిష్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 40 మంది విద్యార్థినులు జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించారు. వివిధ పుస్తకాలను పరిశీలించారు.

## పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం



**చట్టం, సిద్దిపేట ప్రతినిధి :** పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారమే ముఖ్యమని ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వప్న సూచించారు. బుధవారం సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో గల వాడి కేంద్రాలలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి హాజరైన స్వప్న మాట్లాడారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని తద్వారా వారికి పౌష్టికాహారం అందుతుందన్నారు. గర్భం దాల్చిన ప్రతి మహిళ అందుబాటులోని అంగన్వాడి కేంద్రంలో నమోదు చేసుకోవాలని చెప్పారు. బాలింతలు తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలలోనే మధ్యాహ్న భోజనం చేయాలని సూచించారు. పిల్లలకు చిన్నతనంలో చేసిన ప్రత్యేక కార్యక్రమాలు జీవితాంతం గుర్తుంటుందన్నారు. పోషణ పక్వడ పురస్కరించుకుని వివిధ రకాల పౌష్టికాహార పదార్థాలు తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి శ్వేత, అంగన్వాడీ టీచర్లు అరుణ, జ్యోతి, యమున, ఆశ వర్కర్ మాధవి, ఆయాలు సుగుణ, ఆదిలక్ష్మి, రేణుక, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## సమాధానం కొట్టు.. 'తులం బంగారం' పట్టు



**హైదరాబాద్ :** 'సరిగ్గా 23 ఏండ్ల కిందటి ఈ ఫొటో ఏ సందర్భంలోనిది? ఇక్కడ కేసీఆర్‌కి వచ్చిన ఆలోచన ఏంటి? ఆ ఆలోచనతో పుట్టిన పథకం పేరేమిటి? ఆ పథకం ద్వారా ఎన్ని కుటుంబాలకు లబ్ధి చేకూరింది?'.. అంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీశ్‌రెడ్డి ఓ క్విజ్ నిర్వహించారు. ఆ ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పినవారికి 'తులం బంగారం' బహుమతిగా ఇస్తానని ప్రకటించారు. ఈ మేరకు తన 'ఎక్స్' ఖాతాలో బుధవారం ఈ ఫొటోను ఆయన పోస్టు చేశారు. సరిగ్గా 23 ఏండ్ల క్రితం తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్ ఒక పెండ్లికి వెళ్లారని, పెండ్లి కూతురిని ఆశీర్వదించారని తెలుపుతూ.. సంబంధిత ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వాలని నెటిజన్లను కోరారు.

## నిఘా వైఫల్యమే : ఒవైసీ



**చట్టం: హైదరాబాద్:** జమ్ముకశ్మీరులోని పహల్గాంలో మంగళవారం జరిగిన ఉగ్రవాద దాడికి కారణం నిఘా వైఫల్యమేనని ఏఐఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆరోపించారు. ఇది గతంలో జరిగిన యురి, పుల్వామా ఉగ్రవాద దాడుల కన్నా తీవ్రమైనదని, అత్యం త ప్రమాదకరమైనదని చెప్పారు. 'ఉగ్రవాదులు పహల్గాంలో అమాయకులను వారి మతం గురించి అడిగి, విచక్షణ లేకుండా హత్య చేశారు. దీనిని మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇది నిఘా వైఫల్యం కూడా' అని ఒవైసీ విలేకర్లకు చెప్పారు.

## ఎలుగెత్తి చాటేలా ఎల్కతుర్తి సభ

**చట్టం: హైదరాబాద్ :** బీఆర్ఎస్ 25 ఏండ్ల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించే రజతోత్సవ సభకు ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. సభా ప్రాంగణానికి చేరుకునే పార్టీ శ్రేణులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ప్రాంగణమంతా చదును ప్రక్రియ పూర్తయ్యింది. ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో పాటు పార్టీ సీనియర్ నేతలు సభాస్థలిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సూచనలు చేస్తున్నారు. ఇక సభాప్రాంగణాన్ని తిలకించేందుకు ఇప్పటినుంచే పెద్ద సంఖ్యలో నాయకులు, యువకులు తరలివస్తున్నారు. వేదిక వద్ద తమ ఫోన్లలో సెల్ఫీలు దిగుతూ సంబురపడుతున్నారు.



Printed, Published and Owned by SIRIGADA PRASAD and Printed at INDUR OFFSET PRINTERS, Opposite Cheer Hanuman Temple, Weekly Bazar, Nizamabad District,Telangana 503001.,
and Published at: H.No. 3-3-486/2, Gayathrinagar, Varni road, Nizamabad District, Telangana - 503001.,Editor: SIRIGADA PRASAD. RNI.No. TELTEL/2010/32350. Cell ;9948884497. prasadsirigada27@gmail.com